

# చైతన్యరథం



సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**Voice of the leader**

కార్యకర్తల అక్రమ అరెస్టులు నన్ను ఎంతో బాధించాయి. న్యాయ పోరాటం ద్వారా వారందరినీ సాధ్యమైనంత త్వరగా బయటకు తీసుకొస్తాం. అక్రమ కేసులతో వందల కుటుంబాల క్షోభకు కారణమైన ప్రతి ఒక్కరూ రానున్న రోజుల్లో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. ఆయా గ్రామాల్లో కుటుంబ సభ్యుల అరెస్టులతో తల్లడిల్లుతున్న వారికి ఒక తండ్రిలా నేను అండగా ఉంటాను. పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుంది. బాధిత కుటుంబాలకు టీడీపీ అండగా ఉంటుంది.

- నారా చంద్రబాబునాయుడు

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2420** కి.మీ.

11-8-2023 నడిచిన దూరం: **9.5** కి.మీ.

నేర న్యాయ వ్యవస్థలో

# భారీ మార్పులకు శ్రీకారం

- రద్దుకానున్న ఐపీసీ, సీఆర్పీసీ, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్
- వీటి స్థానంలో మూడు కొత్త బిల్లులు లోక్ సభలో ప్రవేశపెట్టిన అమిత్ షా
- బ్రిటీష్ కాలం నాటి దేశ ద్రోహం చట్టం కూడా రద్దు
- శిక్షించడం కంటే న్యాయమందించడమే ప్రధాన లక్ష్యమన్న షా
- కొత్త బిల్లులతో నేర న్యాయ వ్యవస్థ ప్రక్షాళన అవుతుంది
- పార్లమెంట్ స్థాయీ సంఘం పరిశీలనకు కొత్త బిల్లులు




పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ఆఖరి రోజైన శుక్రవారం నాడు నేర న్యాయ వ్యవస్థలో భారీ సంస్కరణలకు శ్రీకారం చుడుతూ కేంద్ర ప్రభుత్వం మూడు కొత్త చట్టాలను లోక్ సభలో ప్రవేశపెట్టింది. బ్రిటీష్ కాలం నుంచి దేశంలో అమల్లో ఉన్న ఇండియన్ పీనల్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, భారతీయ సాక్ష్యం చట్టం (ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్) స్థానంలో మూడు కొత్త బిల్లులను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రవేశపెట్టారు.

1860 నుండి అమల్లో ఉన్న ఈ చట్టాలను కాలగర్భంలో కలిపి నేర న్యాయ వ్యవస్థలో పెనుమార్పులు తెచ్చి పౌరుల హక్కులను కాపాడటమే ఈ కొత్త బిల్లుల లక్ష్యమని అమిత్ షా వివరించారు. బ్రిటీష్ హయాంలో రూపొందించబడ్డ చట్టాలు పరాయి పాలనను బలిష్టం చేయడానికి, భారతీయులను శిక్షించడం ప్రధాన లక్ష్యాలుగా పనిచేశాయని ఆయన అన్నారు. 90 శాతం కేసుల్లో నేరస్తులను శిక్షించే విధంగా కొత్త బిల్లుల్లో సంస్కరణలు ఉంటాయని చెప్పారు.

- మిగతా 2లో..

నిత్య కృషీవలుడు....

# నిరంతర పోరాటయోధుడు

- నిరంతరం ప్రజాక్షేత్రంలో...
- నవ్యాంధ్ర విధ్వంసానికి వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం
- ప్రతి అడుగు యజ్ఞసమానమే
- వయసుతో నిమిత్తం లేకుండా నిరంతర శ్రమ
- చంద్రబాబు పోరాటపటిమ చూసి విస్మయం చెందుతున్న ప్రజలు
- పదిరోజుల జలపోరాటంతో వెల్లివిరుస్తున్న ప్రజాచైతన్యం
- జగనాంధకారం త్వరలో వీడిపోతుందని ప్రజలకు చంద్రబాబు భరోసా

2



# తాడేపల్లి ప్యాలెస్ నుంచే చంద్రబాబుపై దాడికి కుట్ర!

- జగన్ డైరక్షన్‌లో పెద్దిరెడ్డి, అమ్మిరెడ్డి, రిషాంత్‌రెడ్డి స్కెచ్
- మీకు దమ్ముంటే బాబాయిని చంపినోడిని లోపలేయండి
- అన్నీ గుర్తుపెట్టుకుంటాం... రిటర్న్ గిఫ్ట్ ఇచ్చి తీరుతాం
- మహిళా కానిస్టేబుల్‌పై దాడిచేస్తే గన్ ఎక్కడికి వెళ్లింది?
- అమ్మలాంటి అమరావతిని చంపేసిన దుర్మార్గుడు జగన్
- పెదకూరపాడును దోచేస్తున్న ఎమ్మెల్యే శాండ్ శంకర్
- క్రోసూరు బహిరంగసభలో విరుచుకుపడిన నారా లోకేష్

6



## ప్రతిపక్షానికి ఒక రూలు, అధికార పక్షానికి మరో రూలా?

పోలీసుల తీరు సరికాదన్న వర్ల రామయ్య

4

## పోలీసులపై దాడిచేసే వైసీపీ మూకలపై చర్యలేవి డీజీపీ

టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు

లోపలి పేజీల్లో..

అంగళ్లు, పుంగనూరు బాధితుల కుటుంబాలకు ధైర్యం చెప్పిన చంద్రబాబు 2

డ్వాక్రా మహిళలను మోసగించిన జగన్ నీతి పలుకులా: గౌతు శిరీష 8

ఇడుపులపాయలో వెన్ను చూపిన జగన్ పని అయిపోయింది: బీటెక్ రవి 8

మణిపూర్ మండుతుంటే లోక్‌సభలో మోదీ జోకులా: రాహుల్ 14

పార్లమెంటు ఉభయసభలు నిరవధిక వాయిదా 14

చైతన్యరథం

# నిత్య కృషీవలుడు... నిరంతర పోరాటయోధుడు

- నిరంతరం ప్రజాక్షేత్రంలో...
- నవ్యాంధ్ర విధ్వంసానికి వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం
- ప్రతి అడుగు యజ్ఞసమానమే
- వయసుతో నిమిత్తం లేకుండా నిరంతర శ్రమ
- చంద్రబాబు పోరాటపటిమ చూసి విస్మయం చెందుతున్న ప్రజలు
- పదిరోజుల జలపోరాటంతో వెల్లివిరుస్తున్న ప్రజాచైతన్యం
- జగనాంధకారం త్వరలో వీడిపోతుందని ప్రజలకు చంద్రబాబు భరోసా

తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నా, లేకున్నా విరామం లేకుండా కష్టపడతారని గత 40ఏళ్లకు పైగా అయన రాజకీయ జీవితాన్ని గమనించిన వారందరికీ తెలుసు. అయితే... వయసు మీరుతున్నా గత రెండేళ్లుగా జగన్‌రెడ్డి దెబ్బకు విధ్వంసమైన నవ్యాంధ్ర పునర్నిర్మాణానికి అయన చేస్తున్న శ్రమ ప్రజలను, రాజకీయ నాయకులను కూడా విస్మయానికి గురి చేస్తోంది. అందరి నోళ్లల్లో ఒకటే ప్రశ్న... ఈ వయసులో చంద్రబాబుకు అంతశక్తి, ఉత్సాహం ఎలా వస్తున్నాయని?

ఏ వ్యక్తికైనా సామాజికహితం కోసం బలమైన దీక్ష ఉన్నప్పుడు అ వ్యక్తి సహజ శక్తి పలు రెట్లు పెరుగుతుందని మానసిక నిపుణుల అభిప్రాయం. వ్యక్తిగత ప్రయోజనం కోసం ఆరాటపడేటప్పటి కంటే పలువురి హితం కోసం పాటుపడే వారు మరింత బలశాలులు అవుతారు. ఈ సూత్రం 72 ఏళ్ల యువకుడు చంద్రబాబుకి పూర్తిగా అన్వయిస్తుందని వారంటున్నారు.

### చంద్రబాబు దీక్ష - వికసిత నవ్యాంధ్ర

తప్పనిసరి పరిస్థితుల్లో నవ్యాంధ్ర ఏర్పడిన అనంతర ఎన్నికల్లో ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు ఒక దీక్ష పట్టారు. ఆనాటి అగమ్యగోచర పరిస్థితుల్లో పసికూన నవ్యాంధ్రను శీఘ్రగతిన ప్రగతితీరాలకు చేర్చి ప్రజలకు, యువతకు ఓ ఉన్నత భవిష్యత్‌ను కలిగించాలనే తపన ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్లు అయన్ని నడిపించింది. రేయింబవళ్లు శ్రమించి నూతన నవ్యాంధ్ర కోసం పక్కా ప్రణాళికలు రూపొందించి కొద్దికాలంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి బాటపై పరుగులెత్తించారు. అయితే... 2019 ఎన్నికల్లో ప్రజల ఆలోచన వేరుగా ఉండటంతో... నవ్యాంధ్ర గాడి తప్పింది. దీంతో.. తాను కన్నకల చెదిరిపోవడంతో చంద్రబాబు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు.

బాధ్యత కలిగిన ప్రతిపక్షనాయకునిగా రెట్టించిన పట్టుదల, శక్తితో రోడ్డెక్కి ప్రజలను చైతన్యవంతుల్ని చేసి నవ్యాంధ్ర విధ్వంసాన్ని అడ్డుకోవడానికి నిరంతరం చంద్రబాబు కృషిచేస్తున్నారు. ఆయనకు ప్రజలనుంచి వస్తున్న స్పందనను చూసి కలవరపడిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి... చంద్రబాబుని అడ్డుకోవడానికి చేయని అకృత్యంలేదు. అధికారపార్టీ, పోలీస్ యంత్రాంగం దురాగతాలనన్నింటినీ అధిగమిస్తూ ప్రజల కోసం చంద్రబాబు ముందుకు సాగుతూ వచ్చారు.

ప్రజావ్యతిరేకత పెల్లుబికి తనకు అధికార గండం తప్పదని భావించిన జగన్ రెడ్డి ఇంకా దిగజారి చంద్రబాబుపై దాడుల తీవ్రతను ఉధృతం చేశాడు. ప్రజాస్వామ్య పరిధుల్లోనే నడుచుకుంటూ జగన్‌రెడ్డి కుట్రలను ధీటుగా చంద్రబాబు అడ్డుకోవడంతో అధికార శిబిరం ఇంకా కలవరపడింది. అధికారపార్టీ, పోలీస్ యంత్రాంగాల అరాచకాలకు గురవుతున్న తెలుగుదేశం నాయకులు, శ్రేణులకు పూర్తి అండగా ఉంటూ వారిలో ధైర్యాన్ని ఇనుమడింపచేశారు చంద్రబాబు. నవ్యాంధ్ర పునరుజ్జీవన కోసం ఆరాటం, పోరాటం ఒకవైపు... సహచరులను కాపాడుకోవడం నిరంతర రాజకీయ పోరాటం మరోవైపు.. ఈ సవాళ్లతో రెట్టించిన ఉత్సాహం, శక్తితో ఈ వయసులో నూతన చంద్రబాబు అవిష్కరింపబడటం అందరినీ ఆశ్చర్యపరిచింది.

### నిరంతర పోరుబాట

కరోనా మబ్బులు వీడగానే చంద్రబాబు ప్రజాక్షేత్రంలోకి దూకి, అధికారపార్టీ విధ్వంసాలకు వ్యతిరేకంగా పలు ఉద్యమాలు నడిపించారు. బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ రాష్ట్రానికి వంటి చైతన్యపూరిత కార్యక్రమాలతో పార్టీ యంత్రాంగాన్ని, ప్రజలను ఉత్తేజపరిచారు. ప్రతి కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా చేపట్టారు. 45ఏళ్ల ముఖ్యమంత్రి నిరంతరం తాడేపల్లి ప్యాలెస్‌లో విలాసంగా జీవిస్తూ పబ్జీ, ఇతర అన్‌లైన్ క్రీడల్లో మునిగి తేలుతుంటే.. 70 ఏళ్లు దాటిన చంద్రబాబు సుడిగాలిలా రాష్ట్రామంతా పర్యటిస్తూ కష్టాల కడలిలో ఈదుతున్న సామాన్యుడికి.. నేనున్నాను అంటూ భరోసా ఇస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మానసికత, మంత్రులు, సీనియర్ నేతల అక్రమాలు,అరాచకాలను ఎండగడుతూ... వాటి పర్యవసానంగా సామాన్యుడు పడుతున్న కష్టాలను కళ్లకు అద్దినట్టు చంద్రబాబు వివరిస్తున్నారు. నల్లమబ్బులు ఎల్లకాలం ఉండవని... నవ్యాంధ్రను కమ్ముకున్న జగనాంధకారం త్వరలోనే వీడిపోతుందని, ప్రజలకు ఉజ్వల భవిష్యత్ తిరిగి సాక్షాత్కారమవుతుందని చెప్తూ ప్రజల్లో ధైర్యాన్ని నింపే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు చంద్రబాబు.



### జలం కోసం.. జనం కోసం

రాష్ట్రంలో దాదాపు 70శాతం మంది ప్రజలు వ్యవసాయంపైనే అధారపడి ఇప్పటికీ జీవిస్తున్నారు. రైతు బాగుంటేనే పేదలు, కూలీలు సుఖంగా ఉంటారనేది సర్వవిదితం. దీనికి సాగునీటి లభ్యత అత్యవసరం. ఈ కనీస జ్ఞానం కూడా లేని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ విధ్వంసం చేశాడు. వ్యవసాయరంగం కోలుకోకపోతే నవ్యాంధ్ర ప్రగతి పూర్తిగా కుదేలవుతుందని ఆందోళన చెందిన చంద్రబాబు జగన్ విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం తీసుకు రావడం కోసం నాలుగంచెల ప్రణాళిక రూపొందించారు.

ఈ నెల మొదటిన యుద్ధభేరి యాత్ర ప్రారంభించక ముందు కేంద్రపార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాల్లో... మొదటగా రైతన్నకు జగన్ శాపంగా మారినవైనాన్ని, తరువాత రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యంచేసిన తీరును పూసగుచ్చినట్టు వివరించారు. అనంతరం యుద్ధభేరి యాత్ర ప్రారంభించి జిల్లాలు, ప్రాజెక్టులు వారీగా నేటిదుస్థితిని ప్రజల దృష్టికి తీసు కొచ్చారు.

పదిరోజుల యుద్ధభేరి యాత్రలో 20 జిల్లాల్లో 3వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి... 15 ప్రాజెక్టులు సందర్శించి... 35 ప్రజంటేషన్లు, రోడ్ షోలు, బహిరంగసభల ద్వారా సమస్యను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం లో చంద్రబాబు విజయం సాధించారు.

### ఇంజనీర్ కంటే మిన్నగా

రాష్ట్రంలోని 69 ప్రధాన నదులను పోలవరం కేంద్రంగా అనుసంధానం చేసి, ప్రతి ఎకరాకు నీరు ఏ విధంగా అందించవచ్చునో చంద్రబాబు వివరంగా తెలిపారు. అదే రీతిన రాష్ట్రంలోని మూడుప్రాంతాల్లో కూడా స్థానికంగా లభ్యమయ్యే నీటిని ఒడిసిపట్టి... అనుసంధానం ద్వారా గోదా వరి, కృష్ణా జలాలను వాడుకొని ఏ విధంగా ప్రతి రైతుకు నీరందించవచ్చో తెలిపారు. ఈ విషయాలపై పలుచోట్ల ప్రజంటేషన్లు చేసినప్పుడు, చంద్రబాబు సాంకేతిక అంశాలను వివరించినప్పుదు నిపుణులు, పాత్రికేయులు, సామాన్యులు కూడా ఆశ్చర్యపోయారు. ఒక ఇరిగేషన్ ఇంజనీర్ కూడా చెప్పలేని విధంగా అందరికీ అర్థమయ్యేలా చంద్రబాబు చెప్పిన తీరు అందరినీ ఆకట్టుకుంది.

ఒక రాజకీయ నాయకునికి క్లిష్టతరమైన నదుల అనుసంధానంపై అంత పట్టు ఉండటం సామాన్యమైన విషయం కాదు. అయినా చంద్రబాబుకి అదెలా సాధ్యమైందంటే... సాగునీటి ప్రాధాన్యత పట్ల అవగాహన, నదీ జలాలు సముద్రంలో కలిసి వృథా కాకుండా పొలాలకు పారించాలన్న పట్టుదల, వ్యవసాయరంగానికి ఊతమిచ్చి రైతులను, పేదలను, కూలీలను అదుకొని అర్థికప్రగతికి గట్టి పునాదులు వేయాలన్న తపన, క్లిష్టమైన అంశాలను కూడా ఆకళింపు చేసుకోగలిగిన సమర్థత, ఈ విషయాలపై ప్రజల్లో చైతన్యం కలిగించాలన్న ఉద్దేశం ముఖ్య కారణాలు. ఇందువలనే.. చంద్రబాబు ఇతర రాజకీయ నాయకుల కంటే భిన్నంగా కనిపిస్తారు.

### అట్టి చంద్రబాబుని దోషిగా నిలిపిన జగన్ రెడ్డి

నవ్యాంధ్ర ఉన్నతి కోసం వయసుని కూడా లెక్కచేయకుండా ఆ విధంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటున్న చంద్రబాబుని అడ్డుకోవడానికి అయన పైన కుట్రపూరితంగా హత్యాయత్నం కేసులు పెట్టే నీచస్థాయికి దిగజారారు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి. చంద్రబాబు పులివెందుల పర్యటన భారీగా విజయవంతం కావడంతో బెంబేలెత్తిన జగన్ శిబిరం అంగళ్లు, పుంగనూరు వద్ద అయన్ని అంతం చేయాలని చూసి వీలుకాక, తిరిగి ఆయనపైనే హత్యాయత్నం కేసు పెట్టారు. ఈ కేసులు ఏ శిక్షాస్మృతి ప్రకారం నమోదుచేశారో న్యాయ కోవిదులు ఎవరికీ అర్థంకావడంలేదు.

### జగన్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ - జగన్ పీనల్ కోడ్

సంక్షేమాన్ని, అభివృద్ధిని సమన్వయం చేసి పరిపాలించింది చంద్రబాబు. శీఘ్ర అర్థిక ప్రగతితోనే పేదలు, యువత బాగుపడతారని దానికోసం శ్రమించింది చంద్రబాబు. నవ్యాంధ్రకు ఒక బలమైన అభివృద్ధి ఇంజన్‌లా అమరావతిని రాజధానిగా తయారుచేయాలని నిరంతరం శ్రమించింది చంద్రబాబు. బడుగు, బలహీన వర్గాల ఉన్నతిని కాంక్షించింది చంద్రబాబు. రాష్ట్రాభివృద్ధికి వివక్ష రహితమైన, శాంతిసామరస్యాలతో కూడిన వాతావరణం నిరంతరం విలసిల్లాలని కాంక్షించింది చంద్రబాబు. అధునిక సాంకేతికతతో, ప్రపంచీకరణతో లభిస్తున్న అవకాశాలను మన యువతకు అందచేయాలని ప్రణాళికలు రచించింది చంద్రబాబు.

ఇవన్నీ పచ్చినేరాలు... ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దృష్టిలో. దేశవ్యాప్తంగా అమలులో ఉన్న క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ పీనల్ కోడ్ మన రాష్ట్రంలో వర్తించవని జగన్ శాసనం. ఆయన రూపొందించిన జగన్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ మరియు జగన్ పీనల్ కోడ్ మాత్రమే ఇక్కడ నడుస్తాయి. వాటిప్రకారం చంద్రబాబు దోషి, అయితే నవ్యాంధ్ర ప్రజలందరూ ఒకే మాటపైకి వచ్చారు. జగనాంధకారం పోవాలి.. చంద్రోదయం కలగాలి.

- కింజరాపు అచ్చెన్నాయుడు

## నేర న్యాయ వ్యవస్థలో భారీ మార్పులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

కాలగర్భంలో కలిసిపోనున్న ప్రస్తుత చట్టాల్లో శిక్షించడం ప్రధానలక్ష్యంగా ఉందని..కొత్తవాటిలో పౌరులకు సకాలంలో న్యాయం అందించి, వారి హక్కులను కాపాడటానికి ప్రాధా న్యత ఇవ్వబడుతుందని అమిత్ షా తెలిపారు. ప్రతిపాదిత బిల్లులతో నేరన్యాయవ్యవస్థ ప్రక్షాళన అవుతుందన్నారు. కొత్త బిల్లుల ప్రకారం నేర చింతన రాకుండా చేయడానికి శిక్షలు ఉంటాయన్నారు. ప్రస్తుత వ్యవస్థలో మహిళలు, పిల్లలపై జరిగే నేరాలను ఐపీసీ సెక్షన్ 302కింద చేర్చారని.. కొత్త చట్టంలో అట్టి నేరాలకు అధికప్రాధాన్యం ఇస్తామని అయన చెప్పారు. గత కొన్నేళ్లుగా ఎంతో వివాదాస్పదమైన 'దేశ విద్రోహ చట్టం' కొత్తబిల్లు ద్వారా ఐపీసీలో చేసే మార్పుల్లో భాగంగా పూర్తిగా రద్దుఅవుతుందని అమిత్ షా వెల్లడించారు.

### అమిత్ షా ప్రవేశపెట్టిన కొత్త బిల్లులు

1.ఇండియన్ పీనల్ కోడ్‌స్థానంలో భారతీయన్యాయ సంహిత

2.క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత

3.ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌స్థానంలో భారతీయ సాక్ష్య చట్టం

ఈ మూడు కొత్త బిల్లులను పరిశీలనకోసం హెూం శాఖ వ్యవహారాలు పరిశీలించే పార్లమెంట్ స్థాయీ సంఘానికి పంపారు.

### కొత్త బిల్లుల్లో ప్రతిపాదించబడిన కొన్ని అంశాలు

1. సమూహ దాడి చేసి చంపడం, మైనర్ బాలికల అత్యాచారం కేసుల్లో మరణ దండన
2. పరారీలో ఉన్న దావూద్ ఇబ్రహీం లాంటి కరుడు గట్టిన నేరస్తులను విచారించి శిక్షించడం
3. ఏడు సంవత్సరాలు అంతకన్నా ఎక్కువ శిక్ష పడే కేసుల్లో ఫోరెన్సిక్ టీములు తప్పక క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టడం
4. వేర్పాటు వాదం, సాయుధ తిరుగుబాట్లు, విద్రోహ చర్యలు, దేశ సార్వభౌమవత్వానికి మరియు ఐక్యతకు భంగం కలిగించే చర్యలను నిర్వచించడం

దేశవ్యాప్తంగా ఐపీసీ, సీఆర్పీసీ దుర్వినియోగం కాబడుతూ పలువురు రాజకీయ ప్రత్యర్థులపై కేసులు నమోదు కావడం, దేశ విద్రోహ చట్టం కింద పలువరిపై తీవ్రమైన ఆరోపణలు నమోదు కావడం నేపథ్యంలో పలు ప్రజా సంఘాలు ఉద్యమించడమే కాకుండా... కొన్ని అభివృద్ధి చెందిన దేశాలు విడుదల చేస్తున్న డెమోక్రసీ ర్యాంకింగ్ ల్లో దేశం దిగజారిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ మూడు కొత్త బిల్లులను ప్రతిపాదించడం చర్చకు దారితీసింది. వీటివలన నేర న్యాయ వ్యవస్థ మెరుగుపడి ప్రజలకు మేలు జరగాలని పలువురు ఆశిస్తున్నారు.

## అధైర్యపడొద్దు.. నేను తోడుంటా!

- అక్రమ కేసుల బాధిత కుటుంబాలకు చంద్రబాబు భరోసా
- ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పిన టీడీపీ అధినేత



అమరావతి: అంగళ్లు, పుంగనూరు ఘటనల్లో పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేసి వేధిస్తున్న టీడీపీ నేతలు, కార్యకర్తల కుటుంబా లకు తాను తోడుగా ఉంటానని పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. ఎవరూ ధైర్యం కోల్పోవద్దని పార్టీ మెత్తం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పుంగనూరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో అక్రమ కేసుల బాధిత కుటుంబాలతో శుక్రవారం చంద్రబాబునాయుడు ఫోన్‌లో మాట్లాడి ఓదార్చి ధైర్యం చెప్పారు. అంగల్లు, పుంగనూరులలో ఘటనల్లో పార్టీ అధినేత చంద్రబాబుతో సహా వందల మంది టీడీపీ నేతలు, కార్యకర్తలపై కేసులు బనాయించిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు 12 ఎఫ్ఐఆర్ లు నమోదు చేసి, 317 మందిపై హత్యాయత్నం సహా పలు సెక్షన్‌లతో కేసులు పెట్టారు. ఇప్పటికే 81 మందిని పోలీసులుఅరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పెద్ద ఎత్తున అరెసులు చేస్తుండటంతో బాధితుల కుటుంబ సభ్యుల్లో తీవ్రమైన ఆవేదన, ఆందోళన నెలకొంటున్న నేపథ్యంలో అరెస్టయిన పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులతో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. పార్టీ పూర్తి అండగా ఉంటుందన్నారు. ఈ తప్పుడు కేసులు కోర్టులలో నిలబడవన్నారు.

న్యాయం పోరాటం ద్వారా అందరినీ విడుదల చేయిస్తామని చెప్పారు. కార్యకర్తల అక్రమ అరెస్టులు తనను ఎంతో బాధించాయని.... న్యాయ పోరాటం ద్వారా వారందరినీ సాధ్యమైనంత త్వరగా బయటకు తీసుకు వస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అక్రమ కేసులతో వందల కుటుంబాల క్షోభకు కారణం అయిన ప్రతి ఒక్కరు రానున్న రోజుల్లో మూల్యం చెల్లిస్తారని స్పష్టం చేశారు. అయా గ్రామాల్లో కుటుంబ సభ్యుల అరెస్టులతో తల్లడిల్లుతున్న వారికి ఒక తండ్రిలా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# పక్షపాతంగా పోలీసుల వైఖరి

- టీడీపీ పట్ల ఒకలా.. వైసీపీ పట్ల మరోలా ఉంటోందని వర్ల రామయ్య ఆగ్రహం
- చిన్న సంఘటన జరిగినా టీడీపీ వాళ్లపై హత్యాయత్నం కేసులు..
- దీనిని ఇండియన్ పీనల్ కోడ్ అనాలా.. లేక జగన్ పీనల్ కోడ్ అనాలా?

అమరావతి: ఏ చిన్న సంఘటన జరిగినా టీడీపీ వాళ్లపై హత్యాయత్నం కేసులు నమోదు చేస్తుంటే దానిని ఇండియన్ పీనల్ కోడ్ అనాలా.. జగన్ పీనల్ కోడ్‌గా పిలవాలా అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ప్రశ్నించారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసుల వ్యవహారశైలి చాలా పక్షపాతంగా ఉంటోందన్నారు. ముద్దాయిలు టీడీపీ వారైతే పోలీసులు వారి పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. పోలీసులు స్టేషన్‌లో కూర్చునే విచారణ జరిపేసినట్లుగా కేసులు నమోదు చేస్తున్నారే తప్ప సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ జరిపి కేసులు రిజిష్టర్ చేయడం లేదు. ఈ పద్ధతి పోలీసులు మానుకోవాలి. కోర్టులు కూడా ఈ విషయాలను గ్రహించాలి. టీడీపీ నాయకులకు బెయిల్ రాకూడదు, రిమాండుకు వెళ్లి తీరాలనే దృష్టితో పోలీసులు ప్రతిదానికి హత్యాయత్నం (307 ఐపీసీ) కేసులు నమోదు చేస్తున్నారు. పుంగనూరు ఘటనను సాకుగా తీసుకుని టీడీపీ నాయకులను వేధించడమే పోలీసులు పనిగా పెట్టుకున్నారు.

**శిక్షలు కూడా పోలీసులే వేస్తే సరిపోతుంది కదా!**

ఎఫ్ఐఆర్‌లు రాసేది, కేసు రిజిస్టర్ చేసేది, ముద్దాయిలను నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి అరెస్టు చేసేది, జ్యుడిషియల్ కస్టడీకి పంపేది, ఛార్జ్ షీట్ లు వేసేది పోలీసులే అయినప్పుడు శిక్షలు కూడా వారే



వేస్తే ఓ పనైపోతుందికదా అని వర్ల రామయ్య చురకలు వేశారు. వెంకటగిరిలో టీడీపీ నాయకులు కేవలం దిష్టిబొమ్మ తగులబెడితే.. దానికి పోలీసులు హత్యాయత్నం కింద కేసు రిజిస్టర్ చేస్తారా? ఒంటిమీద పెట్రోల్ పడ్డట్టు ఆధారాలు లేకపోయినా పెట్రోల్ పోసి నిప్పంటించబోయారని తప్పుడు కేసు పెడతారా? అసలు అక్కడ మనిషే లేడట.. ఇలా తిమ్మిని బమ్మిని చేసి కేసులు నమోదు చేస్తున్నారు. కత్తితో పొడిచినట్లు చిన్న గాయమైనా లేనప్పుడు, కత్తి కనపడనప్పుడు అది హత్యాయత్నం ఎలా అవుతుందో కేసు నమోదు చేసిన వారు తెలపాలి. 307 జేపీసీ(జగన్ పీనల్ కోడ్) నాన్ బెయిలబుల్ హత్యాయత్నం కేసు పెట్టి అసలు 307 ఐపీసీ పక్కన పెట్టి టీడీపీ నాయకులను భయభ్రాంతులు చేయడం అన్యాయమని వర్ల ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం ఎస్ఐబీ పోలీసు స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్ పట్ల వైసీపీ నాయకుడైన కార్పొరేటర్ చున్నీ లాగి అసభ్యకరంగా ప్రవరించారు. చీరాలలో హెడ్ కానిస్టేబుల్‌ను కింద పడేసి తల పగులగొట్టారు. ఎస్ఐ కూర్చొనబోయే కుర్చీని లాక్కొని కూర్చోబోయారు. ఇంత జరుగుతున్నా పోలీసులు బోద్యం చూస్తున్నారు. వారిపై 307 హత్యాయత్నం కేసు ఎందుకు నమోదు చేయలేదు? పోలీస్ అసోసియేషన్ ఏం చేస్తోంది. వైసీపీ కార్యకర్తలు చూపించిన ఇళ్లపై దాడులు చేసి అడ, మగ తేడా లేకుండా, టీడీపీ వాళ్లను భయభ్రాంతులకు గురిచేస్తే భవిష్యత్తులో మీకు పుట్టగతులుండవని వర్ల హెచ్చరించారు.

**పని అయిపోయిందని తెలిసే వంగివంగి దండాలు**

జగన్ మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంపాలు చేస్తున్నాడు. జగన్ పని అయిపోయిందని తెలుసుకునే కాబోలు అందరికీ వంగి వంగి దండాలు పెడుతున్నాడు. జగన్ గుట్టు బయట పడిపోయింది, ఇక ప్రజలు ఛీ కొడతారని తెలుసుకుని ప్రజలకు వంగి వంగి దండాలు పెట్టడం మొదలుపెట్టారు. వెంకటగిరి పోలీస్ స్టేషన్ లో రిజిష్టర్ చేసిన క్రైమ్ నెంబర్ 153/2023 కేసును వెంటనే రద్దు చేయాలి. పుంగనూరు ఘటనను చూపించి టీడీపీ కార్యకర్తలను సాధించాలనుకుంటే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వర్ల రామయ్య హెచ్చరించారు.

## పోలీసులపై దాడులకు తెగబడుతున్న అధికారపార్టీ మూకలపై చర్యలు తీసుకోగలవా డీజీపీ?

- మహిళా ఎక్సైజ్ పోలీస్‌పై వైసీపీమూకలు దాడిచేస్తే బేరసారాలా?
- తమ నేరాల్లో పోలీసులను భాగస్తులు చేసి.. వారి అలవెన్సులు నిలిపేస్తారా?
- మంత్రి అప్పలరాజు పోలీసులను దూషిస్తే, అధికారుల సంఘం ఏం చేస్తోంది?
- ప్రశ్నించిన టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు

అమరావతి: జగన్‌రెడ్డి అరాచక పాలనలో ప్రజలతో పాటు పోలీసులు కూడా బాధితులు అయ్యారని, కల్తీమద్యంతో పట్టుబడిన వైసీపీ నేతల్ని పట్టుకున్న పాపానికి అనంతపురం జిల్లాలో పట్టపగలే అధికారపార్టీ నేతలు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌పై దాడిచేసి, మహిళా కానిస్టేబుల్ బట్టలు చింపి దుర్భాషలాడటాన్ని ఖాకీలు ఎలా సమర్థించుకుంటారని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంగళ్లు, పుంగనూరు బైపాస్ లో చంద్రబాబునాయుడి పర్యటనను అడ్డుకోవడానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అతని తమ్ముడు ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి అరాచకం సృష్టించి, తెలుగుదేశం శ్రేణుల తలలు పగలగొడితే, ముద్దాయిల్ని వదిలేసి, బాధితులపై పోలీసులు కేసులు పెట్టడాన్ని ఏమనాలి? వైసీపీ రౌడీ మూకల్ని వదిలేసి, దెబ్బలు తిని రక్తం చిందించిన టీడీపీ నేతలు కార్యకర్తలపై సెక్షన్ 307కింద కేసులు నమోదు చేయడం పోలీస్ వ్యవస్థకే సిగ్గుచేటు. జరిగిన ఘటనలో చంద్రబాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేయడం జగన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి అతని సోదరుడు ద్వారకానాథ్ రెడ్డిల రాక్షసానందానికి నిదర్శనం అని బొండా ధ్వజమెత్తారు.

సాటీ సిబ్బంది దాడిచేస్తున్న అధికారపార్టీ నేతల్ని చట్టప్రకారం శిక్షించే దమ్ము, ధైర్యం డీజీపీకి ఉన్నాయా? వైసీపీ నేతల దాడిలో బాధితులైన చంద్రబాబు, టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టించినంత తేలిగ్గా... డీజీపీ వైసీపీ వాళ్లపై చర్యలు తీసుకోగలరా? అని ఆయన నిలదీశారు.



తెలుగుదేశం పార్టీ వాళ్లు ఇచ్చిన ఫిర్యాదులు తీసుకోకుండా, తలలు పగలగొట్టించుకొని రక్తగాయాలైన వారిపై హత్యాయత్నం కేసులు పెట్టించిన డీజీపీకి అనంతపురంలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పై జరిగిన దాడి కనిపించడంలేదా అన్న బొండా, మహిళా కానిస్టేబుల్, ఎస్సైలను కొట్టి, మహిళని చూడకుండా అసభ్యంగా ప్రవర్తించిన వైసీపీ నేతలపై డీజీపీ ఎలాంటి కేసులు పెట్టించి, ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నాడో సమాధానం చెప్పాలన్నారు.

వైసీపీ నేతలు, కార్యకర్తలపై కేసులు పెట్టించే ధైర్యం డీజీపీకి ఉందా? చట్టప్రకారం తప్పుచేసిన వారిని శిక్షించే దమ్ము, సత్తా రాజేంద్రనాథ్ రెడ్డికి ఉందా.. లేక ఎప్పటి లానే జీహుజూర్ అని వదిలేస్తాడా? తమ అవినీతి...దోపిడీ..తప్పులను ప్రశ్నించే వారిపై దాడులు చేయడం.. పోలీసుల సాయంతో తప్పుడు కేసులు పెట్టించడం వైసీపీ నేతలకు నిత్యకృత్యమైందన్నారు.

పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఆలయంలో అర్చకుడిపై వైసీపీ నేత దాడిచేయడం హిందూ ధర్మానికే తలవంపులు. అర్చకుడి యజ్ఞోపవీతాన్ని తెంపేసి, అతని పై దాడిచేయడంపై జగన్ రెడ్డిని సమర్థించే స్వామీజీలు ఏం సమాధానం చెబుతారు? అధికార మదంతో హిందూ దేవాలయాలను ధ్వంసం చేయించి, విగ్రహాలు పగలగొట్టించి నప్పుడే జగన్ రెడ్డిని హిందూ సమాజం నిలదీసి ఉంటే నేడు అర్చకులపై దాడిచేసే పరిస్థితి వచ్చేదికాదు. ఆలయాలకు.. అర్చకులకు... మహిళలకు... చిన్నారులకు.. ప్రతిపక్షనేతలకు.. మీడియా సంస్థలకు... సామాన్య ప్రజలకు... ఎవరికీ ఈ ప్రభుత్వంలో రక్షణలేదు. ముఖ్యమంత్రి సొంత బాబాయ్‌ని దారుణంగా చంపేశారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అని ఉమామహేశ్వరరావు అన్నారు.

రిషంత్ రెడ్డి.. అమ్మిరెడ్డి లాంటి పోలీస్ అధికారులు.. కొందరు కిందిస్థాయి సిబ్బంది అధికారపార్టీకి అడ్డగోలుగా సహకరిస్తున్నారు. సూళ్లూరుపేటలో వైసీపీ నేత బరితెగించి ఎస్సైపై చేయిచేసుకుంటే పోలీస్ శాఖ సదరునేతను ఏంచేసింది? మంత్రి సీదిరి అప్పల రాజు పోలీసులపై దాడిచేశాడు.. మాజీమంత్రి పేర్నినాని మీడియాసాక్షిగా పోలీసుల్ని దూషించాడు..ఈ ఘటనలు ఏపీ పోలీస్ అధికారుల సంఘానికి కనిపించడంలేదా? పోలీసులకు ఇవ్వాల్సిన అలవెన్సులు, ఇతర ప్రయోజనాలు జగన్ రెడ్డి నిలిపేస్తే, పోలీస్ అధికారుల సంఘం ఎందుకు ప్రశ్నించలేని దుస్థితిలో ఉందని బొండా నిలదీశారు.

శ్రుతిమించిన జగన్ రెడ్డి సర్కారు అవినీతి, అరాచకాలను పోలీస్ వ్యవస్థ కట్టడిచేయలేదని ప్రజలకు అర్థమైంది. పోలీసుల్నే వైసీపీ నేతలు కొడుతుంటే, ఇక ఆ పోలీసులు మాకేం న్యాయం చేస్తారని ప్రజలు అంటున్నారంటే పరిస్థితి ఎలా ఉందో పోలీస్ అధికారుల సంఘం అర్థం చేసుకోవాలి. రాబోయే రోజుల్లో ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి కర్రుకాల్చి వాత పెట్టకుంటే, భవిష్యత్‌లో జరిగే పరిణామాలు ఇంకా దారుణంగా ఉంటాయి. పోలీస్ శాఖ ఇప్పటికైనా చట్టాలు అమలు చేసి, తప్పుచేసిన వారిని కఠినంగా శిక్షించాలని, కళంకిత పోలీస్ అధికారులు వారి ప్రవర్తన మార్చుకొని చట్టప్రకారం పనిచేయాలి అని బొండా ఉమా సూచించారు.

## ఉద్రిక్తతల మధ్య పవన్ పర్యటన

- పోలీసు ఆంక్షల మధ్యనే రుషికొండ పరిశీలన
- జగన్‌కు ఎన్ని ఇళ్లు కావాలని ప్రశ్నించిన జనసేనాని



విశాఖ: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖ పర్యటన ఉద్రిక్తతలు, ఆంక్షల మధ్యనే కొనసాగింది. శుక్రవారం రుషికొండ, ఎర్రమట్టి దిబ్బలు పరిశీలిస్తానని పవన్ ప్రకటించారు. అయితే గురువారం జగదాంబ సెంటర్లో జరిగిన సభలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ ఆయనకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. మరోవైపు ఆయన పర్యటనపై పోలీసులు అనేక ఆంక్షలు విధించారు. తొలుత రుషికొండకు ఐదారు కిలోమీటర్ల దూరంలోని జోడుగుళ్లపాలెం దగ్గర ఆగిపోవాలని ఆదేశించారు. అక్కడి నుండి ఎనిమిది వాహనాలకు మాత్రమే అనుమతి ఇచ్చారు. రుషికొండ దగ్గర రోడ్డుకు కుడివైపున పవన్ వెళ్లకూడదన్నారు. ఎడమవైపునే వెళ్లాలని పోలీసులు షరతులు విధించారు. రుషికొండ కుడి వైపున ఉంటే అటు కాకుండా ఎడమవైపు వెళ్లమనడం ఏంటని జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక రుషికొండ దగ్గర మీడియా సమావేశం పెట్టవద్దని ఆంక్షలు పెట్టారు. గీతం యూనివర్శిటీ దగ్గర మీడియా సమావేశం ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు ఆదేశించారు. పోలీసుల తీరుపై జనసేన నేతలు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తంచేశారు. పోలీసుల ఆంక్షలు దాటుకుని పవన్ చివరకు రుషికొండ వద్దకు చేరుకున్నారు. కొండపైకి వెళ్లే దారిలో బారికేడ్లు ఏర్పాటు చేశారు. రుషికొండ వద్దకు నడుచుకుంటూ వెళ్లడానికి జనసేనాని ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. రోడ్డు వద్ద నుండే చూడాలని సూచించారు. దీంతో అక్కడి నుండే పరిశీలించారు. కొండ తవ్వకాల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డుతూ చట్టాలను కాపాడాల్సిన ముఖ్య మంత్రి, ఆయనే ఉల్లంఘిస్తే ఎలా అని ప్రశ్నించారు. విపక్షాలు, ఇతరులు ఎవరైనా శాంతియుతంగా చిన్న నిరసన తెలిపినా అరెస్టు చేస్తారని, కానీ జగన్ ప్రభుత్వం మాత్రం కొండను తవ్వినా ఏం కాదా అన్నారు. ఉత్తరాంధ్రపై జగన్ కన్ను పడిందన్నారు. వైసీపీ నేతలు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను దోచేస్తున్నారన్నారు. ఇలాంటి వ్యక్తులను ఎన్నుకుంటే దోపిడీ ఇలాగే ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయానికి ఒక ఇల్లు సరిపోదా? ఇంకా ఎన్ని ఇళ్లు కావాలన్నారు. విశాఖలో ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి రుషికొండలో ఇంత పెద్ద భవన నిర్మాణం అవసరమా అని ప్రశ్నించారు. రిషికొండలో నిర్మాణాలకు గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతి ఉందా.. లేదా చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి అధికారిక కార్యాలయం కోసం ఇలా చేయాలా.. అద్భుతంగా కనిపించడం కోసం ఇక్కడ ముఖ్యమంత్రి కార్యాలయం కావాలా.. అని ప్రశ్నించా రు. ప్రజలు శాంతియుతంగా ఉంటారని చెప్పి, ఉత్తరాంధ్రను దోపిడీ చేయాలనుకోవడం తప్పన్నారు. ఈ అక్రమాన్ని, అన్యాయాన్ని మీడియా కూడా ప్రజలకు చెప్పాలన్నారు. ఈ అక్రమాన్ని తాను వెలికి తీసుకు వస్తున్నానని, తానొక్కడినే చేయడం కాదని, అందరూ ప్రజలకు చెప్పాలన్నారు. ఉత్తరాంధ్రలో దోపిడీ ఆగిపోవాలన్నారు. రుషికొండ లాంటి ప్రకృతి వనరును దోచుకుంటున్నారు. ఉత్తరాంధ్రను దోచుకుంటున్నారు. తెలంగాణను కూడా వీళ్ళే దోచుకున్నారు. ఒక్క రాజధానికే దిక్కులేదు. మూడు రాజధానులు కడతారట. ప్రభుత్వ సర్క్యూట్ హౌస్ ను తాకట్టు పెట్టడం ముఖ్యమంత్రి చేయాల్సిన పనేనా?. చట్టాలను కాపాడాల్సిన సీఎం చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారన్నారు. కాగా పవన్ బస చేసిన నోవాటెల్ దగ్గర పవన్‌ని చూడడానికి భారీగా అభిమానులు తరలి వచ్చారు.

# క్రోసూరులో కదంతొక్కిన యువగళం పాదయాత్ర!

**దారిపొడవునా యువనేతకు నీరాజనాలు... వినతుల వెల్లువ | నేడు తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గంలోకి యువగళం**







పెదకూరపాడు: జనగళమే యువగళమై ప్రభంజనంలా సాగుతున్న యువగళం పాదయాత్ర పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగుతోంది. 181వరోజు యువనేత లోకేష్ చేపట్టిన పాదయాత్రకు ప్రజలనుంచి అనూహ్య స్పందన లభించింది. క్రోసూరులో నిర్వహించిన బహిరంగ సభకు జనం పోటెత్తారు. అడుగడుగునా మహిళలు యువనేతకు హారతులతో నీరాజనాలు పడుతూ ఆత్మీయస్వాగతం పలికారు. భారీ గజమాలలతో యువనేతను గ్రామాల్లోకి ఆహ్వానించారు. క్రోసూరు ప్రధాన రహదారి జనంతో కిటకిటలాడింది. యువనేతను చూసేందుకు మహిళలు, యువత, వృద్ధులు భారీగా రోడ్లపైకి తరలివచ్చి, సమస్యలను విన్నవించారు. జగన్ అడ్డగోలుగా విద్యుత్ ఛార్జీలు పెంచి, మా పై జగన్ పెను భారం మోపాడని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రోజు విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తానన్న జగన్ ఇప్పుడు రకరకాల పేరుతో ప్రజలని దోచుకుంటున్నాడని మండిపడ్డారు. యువనేత లోకేష్ మాట్లాడుతూ... కరెంట్ బిల్లు పట్టుకుంటే షాక్ కొడుతుంది. ప్రతి యూనిట్ పై జే ట్యాక్స్ వేస్తున్నాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పన్నుల భారం తగ్గిస్తామని భరోసా ఇచ్చారు. మార్గమధ్యలో అందుకూరు గ్రామస్తులు లోకేష్ ను కలిసి ఎదువాగుపై హైలెవల్ చప్టా నిర్మించాలని, క్రోసూరు నుంచి అందుకూరు మీదుగా పెదకూరపాడు వెళ్లేందుకు బస్ సౌకర్యం కల్పించాలని కోరారు. అధికారంలోకి వచ్చాక సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చి ముందుకు సాగారు. 181వరోజు యువనేత లోకేష్ 9.5 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2420 కి.మీ.ల మేర పూర్తయింది. శనివారం సాయంత్రం యువగళం పాదయాత్ర తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది.















# తాడేపల్లి ప్యాలెస్ నుంచే చంద్రబాబుపై దాడికి కుట్ర!

- జగన్ డైరక్షన్‌లో పెద్దిరెడ్డి, అమ్మిరెడ్డి, రిషాంత్ రెడ్డి స్కెచ్
- మీకు దమ్ముంటే బాబాయిని చంపినోడిని లోపలేయండి
- అన్నీ గుర్తుపెట్టుకుంటాం... రిటర్న్ గిఫ్ట్ ఇచ్చి తీరుతాం
- మహిళా కానిస్టేబుల్‌పై దాడిచేస్తే గన్ ఎక్కడికి వెళ్లింది?
- అమ్మలాంటి అమరావతిని చంపేసిన దుర్మార్గుడు జగన్
- పెదకూరపాడును దోచేస్తున్న ఎమ్మెల్యే శాండ్ శంకర్
- క్రోసూరు బహిరంగసభలో విరుచుకుపడిన నారా లోకేష్



పెదకూరపాడు: నాలుగేళ్లలో జగన్ పీకింది, పొడిచింది ఏమి లేదు, అందుకే బాబు ప్రాజెక్టులు చూడటానికి వెళ్తే జగన్ భయపడుతున్నాడు, ప్రతిపక్ష నేత చంద్రబాబు ఏ పర్యటనకు వెళ్లినా మొరగని వైసీపీ కుక్కలేదు, వారు రాయి వేయని చోటు లేదు, అన్నింటినీ ఎదుర్కొంటూ సైకో జగన్ అరాచకాలను బయటపెడుతూనే ఉన్నారని యువనేత నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరులో జరిగిన బహిరంగసభలో నారా లోకేష్ మాట్లాడుతూ... బాబుగారిపై దాడికి తాడేపల్లి ప్యాలస్ లోనే కుట్ర జరిగింది. సైకో జగన్ డైరెక్షన్ లో బ్రోకర్ సజ్జల, పాపాల పెద్దిరెడ్డి, డీఐజీ అమ్మిరెడ్డి, ఎస్పీ రిషాంత్ రెడ్డి కలిసి రాళ్లదాడికి స్కెచ్ వేసారు. దాడి చేసింది వైసీపీ రౌడీలు, రాళ్లు వేసింది వైసీపీ సైకో గ్యాంగ్, కేసు పెట్టింది మాత్రం చంద్రబాబుపైన. చంద్రబాబుపై హత్యాయత్నం కేసు పెట్టారంటే జగన్ ఎంత పిరికోడో అర్థం అవుతుంది.

## వైసీపీ రౌడీలపై కేసు పెట్టలేదే?

డీఐజీ అమ్మిరెడ్డి, ఎస్పీ రిషాంత్ రెడ్డి కి వైసీపీ వాళ్ళు వేసిన రాళ్లు కనపడలేదు. వైసీపీ రౌడీల మీద ఒక్క కేసు లేదు. వారిద్దరూ అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారు. ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి, కానీ అన్ని గుర్తుపెట్టుకుని రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం. బాబాయ్‌ని లేపేసిన చరిత్ర జగన్, అవినాష్‌ది. మీకు దమ్ముంటే జగన్‌పై మర్డర్ కేసు పెట్టి లోపల వెయ్యండి. జగన్ సీఎం అయ్యింది ఎందుకు?అని ప్రశ్నించిన లోకేష్.. మూడు ఆప్షన్లు ఇచ్చారు. ఆప్షన్1. చంద్రబాబు గారిపై హత్యాయత్నం కేసు పెట్టడానికి. ఆప్షన్2. అయ్యన్నపాత్రుడు గారి పై రేప్ కేసు పెట్టడానికి. ఆప్షన్3. పెళ్ళికి వెళ్లిన చిన్నరాజప్ప గారు, యనమల రామకృష్ణుడు గారిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడానికి. ఆప్షన్4. ఆల్ ది అబోవ్.

## అమరావతి నేలపై పాదయాత్ర అదృష్టం

యువగళం..మనగళం..ప్రజాబలం. వినుకొండ అదిరిపోయింది. మాచర్ల మాస్ దెబ్బ అదుర్స్. గురజాల దద్దరిల్లింది, సత్తెనపల్లి కదం తొక్కింది. పెదకూరపాడు జనసంద్రంగా మారింది. రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు పాలించిన గడ్డ పెదకూరపాడు. శాతవాహనులు ఏలిన నేల పెదకూరపాడు. గౌతమబుద్ధుడు నడయాడిన ప్రాంతం ఇది. అమరేశ్వర స్వామి దేవాలయం, వైకుంఠపురం వెంకటేశ్వర స్వామి అలయం ఉన్న పుణ్య భూమి పెదకూరపాడు. ఇంద్రుడు రాజధాని అమరావతి, మన చంద్రుడు ప్రజారాజధాని అమరావతి. ఈ పవిత్రమైన ప్రాంతంలో పాదయాత్ర చేయడం నా అదృష్టం.

## రాష్ట్రంలో దిశ చట్టం ఉందా?

జగన్ ని ఒక ప్రశ్న అడుగుతాను? రాష్ట్రం లో దిశ చట్టం ఉందా? అసలు చట్టమే లేదు. కానీ జగన్ బిల్డప్ మాత్రం పీక్ లో ఉంటుంది. గన్ కంటే ముందు వస్తా అంటాడు? అనంతపురం సెబ్ పోలీస్ స్టేషన్ పై వైసీపీ నేతలు దాడి చేసి మహిళా కానిస్టేబుల్ డ్రెస్ పట్టుకొని బయటకి ఈడ్చుకెళ్లారు. గన్ కంటే ముందు వెళ్తాడు అన్న జగన్ ఎందుకు వెళ్ళలేదు? అక్రమ మద్యం తరలిస్తున్న వాడిని పట్టుకుంటే వైసీపీ నాయకుడు చంద్రశేఖర్ అనుచరులతో కలిసి పోలీస్ స్టేషన్ కు వెళ్లి దాడి చేసి చితకబాదాడు. ఎస్ఐ కుర్చీలో కూర్చొని అరెస్ట్ చేసిన వాడిని వదిలేయమంటూ బూతులు తిట్టాడు. అంత జరిగితే స్టేషన్ బెయిల్ ఇచ్చి వదిలేసారు. దళిత సీఐ ఆత్మహత్య చేసుకున్నా, పోలీసుల పై దాడి చేసినా నాలుగో సింహం ఎందుకు స్పందించడం లేదు?

## అమరావతిపై మడమతిప్పిన జగన్

జగన్ సైకో అయితే ఉమ్మడి గుంటూరు జిల్లా వైసీపీ నేతలు పిల్ల సైకోలు. అమ్మ లాంటి అమరావతిని చంపేసిన దుర్మార్గుడు జగన్. రాజధాని రాష్ట్రానికి మధ్యలో ఉండాలి అన్నాడు, అసెంబ్లీలో అమరావతికి జై కొట్టాడు. కనీసం 30 వేల ఎకరాలు ఉండాలి అన్నాడు. ఎన్నికల ముందు అమరావతి లోనే రాజధాని అన్నాడు. వైసీపీ గెలిస్తే రాజధాని మారుస్తారు అంటూ టీడీపీ దుష్ప్రచారం చేస్తోంది ఎవరూ నమ్మకండి అన్నాడు. ఆ రోజు ఉమ్మడి గుంటూరు జిల్లా వైసీపీ నేతలు అంతా అమరావతే రాజధాని అందుకే జగన్ ఇక్కడ ఇళ్లు కట్టుకుంటున్నాడు అని అన్నారు. కానీ గెలిచిన తరువాత ఏం అయ్యింది? జగన్ మాట మార్చాడు..మడమ తిప్పాడు. రాష్ట్రానికి జీవనాడి అయిన అమరావతిని జగన్ విధ్వంసం చేసాడు.

## కులం, మతం పేరుతో నీచమైన కుట్ర

అమరావతి పై జగన్ నీచమైన కుట్రలు చేసాడు. అమరావతి ని శ్మశానం అన్నాడు, అమరావతిలో భూకంపాలు వస్తాయి అన్నాడు, వర్షం వస్తే మునిగిపోతుంది అన్నాడు. కులం,మతం, ప్రాంతం పేరుతో అమరావతిపై విషం కక్కాడు జగన్. జగన్ కుట్రలను తట్టుకొని నిలబడింది అమరావతి. సుదీర్ఘ పోరాటం చేసి సైకోకి సినిమా చూపించారు అమరావతి రైతులు. ఉమ్మడి గుంటూరు జిల్లా వైసీపీ నాయ కులకు సిగ్గుందా? జగన్ అమరావతిని చంపేస్తుంటే వీళ్లు చప్పట్లు కొట్టారు. అసలు మీరు పుట్టింది గుంటూరు నేల పైనేనా? పుట్టిన నేలకి ద్రోహం చేసిన దుర్మార్గులు వైసిపి గుంటూరు జిల్లా నేతలు. పరిపాలనా సౌలభ్యం కోసం ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం.

## కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్ జగన్

జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్, రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు. ఒక కుటుంబం నాకు కరెంట్ బిల్లు పంపింది. 18 యూనిట్లు విద్యుత్ వాడితే రూ.75 రూపాయలు రావాల్సిన బిల్లు రూ.375 వచ్చింది. జే ట్యాక్స్ వేసి కరెంట్ బిల్లు ముట్టుకుంటే షాక్ కొట్టేలా చేసాడు జగన్.ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు.

## దమ్ముంటే బిల్లులపై స్టిక్కర్లు వేయాలి

జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. జగన్ కట్టింగ్ మాస్టర్. అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ జగన్. జగన్ మహిళల్ని నమ్మించి మోసం చేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఏం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తా అని మోసం చేసాడు.

## మహిళలను ఆదుకునేందుకే మహాశక్తి

2వేల కి.మీ.ల పాదయాత్రలో మీ కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తాను . భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం. మహాశక్తి పథకం కింద... ఆడబిడ్డ నిధి: 18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం: ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు. ఇద్దరు ఉంటే రూ.30 వేలు. 3) దీపం పథకం: ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం: మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.

## యువత భవితను దెబ్బకొట్టిన జగన్!

జగన్ యువత భవిష్యత్తు పై దెబ్బ కొట్టాడు. యువత ఎప్పుడూ పేదరికంలోనే ఉండాలి అని జగన్ కోరుకుంటున్నాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు, డీఎస్సీ లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జీఓ.77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికి ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

## రైతుల కోసం అన్నదాత పథకం

జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మోటార్లకు మీటర్లు పెడుతున్నాడు. ఆ మీటర్లు రైతులకు ఉరితాళ్లు. మీటర్లు బిగిస్తే పగలగొట్టండి. టీడీపీ మీకు అండగా ఉంటుంది. రైతుల బాధలు చూసాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం.

## పోలీసుల డబ్బునూ కొట్టేశాడు!

జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. ఇప్పుడు జీపీఎస్ అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టీఏ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జీపీఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది. ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని దివాలాకోరు ప్రభుత్వం ఇది. ఇప్పుడు ఏకంగా పోలీసులకు ఇచ్చే అలవెన్స్ కూడా కోత పెట్టాడు జగన్. 15 శాతం అలవెన్స్ కట్ చేసాడు. ఎస్ఐ కి 10 వేలు, సిఐకి 8 వేలు, కానిస్టేబుల్ కి 6 వేలు కట్ చేసాడు. జగన్ తెచ్చిన జిఓ 79 రద్దు చేస్తాం. అలవెన్స్ యథాతథంగా ఇస్తాం.

## బీసీల కోసం ప్రత్యేకరక్షణ చట్టం

బీసీలు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూసాను. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం.

డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసీపీ నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు.

(మిగతా వివరాలు 7వ పేజీలో)

# తాడేపల్లి ప్యాలెస్ నుంచే చంద్రబాబుపై దాడికి కుట్ర!



(6వ పేజీ తరువాయి)

27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం. జగన్ పాలనలో మైనార్టీలను చిత్ర హింసలకు గురిచేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం, మిస్బా, హాజీరా. ఇలా ఎంతో మంది బాధితులు. మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేసాడు. దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధికి నిధులు కూడా ఇవ్వడం లేదు.

### పెదకూరపాడును అభివృద్ధి చేసింది టీడీపీ

పెదకూరపాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది టీడీపీ. రూ.1000 కోట్లతో పెదకూరపాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది టీడీపీ. తాగు, సాగు నీటి ప్రాజెక్టులు, పేదలకు ఇళ్లు, టిడ్కో ఇళ్లు, పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, సీసీ రోడ్లు, డబుల్ రోడ్లు నిర్మించింది టీడీపీ. కానీ మీరు ఏం చేసారు? పాలిచ్చే ఆవుని వద్దనుకొని తన్నే దున్నపోతుని తెచ్చుకున్నారు. పెదకూరపాడుని అభివృద్ధిలో నంబర్ 1 చేస్తారని మీరు నంబూరు శంకర్రావుని గెలిపించారు. కానీ జరిగింది ఏంటి? పెదకూరపాడులో అభివృద్ధి నిల్లు.. అవినీతి ఫుల్లు. పెదకూరపాడుని ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ మాఫియా కి అడ్డాగా మార్చేసారు.

### శాండ్ శంకర్ దోపిడీ పర్వం

ఇక్కడ జరుగుతున్న అవినీతి, అక్రమాల గురించి తెలుసుకున్న తరువాత నంబూరు శంకర్రావు పేరు మార్చాను. శ్యాండ్ శంకర్ అని పేరు పెట్టా. ఉమ్మడి గుంటూరు జిల్లా ఇసుక రీచులు అన్నీ శ్యాండ్ శంకర్ కబ్జా చేసాడు. ఈయన ఇసుక దాహానికి కృష్ణా నది ఇసుక గుంతల్లో పడి 22 మంది చనిపోయారు. ఇందులో విద్యార్థులు, చిన్నారులు కూడా ఉన్నారు. ప్రజల్ని చంపినా, రోడ్లు నాశనం చేసినా ఆయన్ని ఎవరూ ఆపరు. ప్రతి నెలా రూ.20 కోట్లు జగన్ కి ఇసుక వాటా పంపుతున్నాడు. శ్యాండ్ శంకర్, ఆయన అనుచరులు సెంటు స్థలాల పేరుతో తక్కువ ధరకి రైతుల దగ్గర భూములు కొని ఎక్కువ ధరకి ప్రభుత్వానికి అమ్మేసారు. ఏకంగా బ్యాంక్ తనఖాలో ఉన్న భూమిని కూడా ప్రభుత్వానికి అమ్మేసాడు. ఆ బ్యాంకు సిబ్బంది సీబీఐకి ఫిర్యాదు చేసారు. వీళ్ల ధనదాహానికి ఇంఛార్జ్ తహసీల్దార్ గా ఉన్న మహిళా అధికారి సస్పెండ్ అయ్యారు. పవిత్రమైన వైకుంఠపురం కొండకు గుండు కొట్టాడు. ఈ కొండపై ఉన్న దేవాలయాన్ని టీటీడీ లో కలపాలని టీడీపీ ప్రభుత్వం ఆలోచిస్తే, ఇప్పుడు ఏకంగా కొండనే మింగేస్తున్నాడు చెరువులు, వాగుల్లో మట్టి లేపేస్తున్నారు.

### ఏ రోడ్డు వేయాలన్నా ఎమ్మెల్యే కంపెనీనే!

శ్యాండ్ శంకర్ అవినీతి లో ఎక్స్ పర్ట్. వీళ్లకి గోదావరి, పెన్నా నదులు అనుసంధానం చేసే ప్రాజెక్టు కట్టడం చేతకాదు. కానీ ఈ ప్రాజెక్టు కింద వచ్చే భూములను అనుచరులతో తక్కువ రేటుకి కొని ప్రభుత్వానికి ఎక్కువ ధరకి అమ్మాలని స్కెచ్ వేసాడు. నియోజకవర్గం లో ఏ రోడ్డు వెయ్యాలన్నా ఎమ్మెల్యే పార్ట్నర్ గా ఉన్న కంపెనీ వెయ్యాలి. రెండు కోట్ల అరు లక్షలతో వేసిన పెదకూరపాడు అత్తలూరు రోడ్డు ఆరు నెలలకే ధ్వంసం అయింది. రేషన్ బియ్యాన్ని కూడా అక్రమంగా తరలిస్తున్నాడు శ్యాండ్ శంకర్రావు. శ్యాండ్ శంకర్, ఆయన కుమారుడు చక్రవర్తి చెప్పిందే అధికారులు చెయ్యాలి లేకపోతే సస్పెండ్ చేయిస్తారు. ఒక ఎంపీడీవోని ట్రాన్స్ ఫర్ చేయించారు. ఒక ఎస్సై ని సస్పెండ్ చేయించారు. టీడీపీ వాళ్ళ పై కేసులు పెట్టలేదని సీఐ లని, ఎస్ఐ లని వీఆర్‌కి పంపారు. క్రోసూరు మండలంలోని పెరికపాడు గ్రామంలో అటవీ భూమిని శ్యాండ్ శంకర్ ప్రోత్సాహంతో అనుచరులు సుమారు 400 ఎకరాలు ఆక్రమించి వాటిని చదును చేసి అమ్ముకోవడం ప్లాట్లుగా చేసి విక్రయించడం చేస్తున్నారు. శాండ్ శంకర్ కి సిగ్గుంటే రాజీనామా చేసేవాడు. అమ్మలాంటి అమరావతిని జగన్ చంపేస్తుంటే చప్పట్లు కొట్టిన దుర్మార్గుడు శ్యాండ్ శంకర్.

### తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం. పెదకూరపాడు లో టీడీపీని భారీ మెజారిటీ తో గెలిపించండి. నియోజకవర్గంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం. వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. డ్రైనేజ్ లు లేక గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో మెరుగైన డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తాం. ఎస్ఎస్పీ కెనాల్ ద్వారా ఎత్తిపోతల పథకం నిర్మించి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం. గ్రామాల్లో వాటర్ హెడ్ ట్యాంక్స్ అన్ని పాడైపోయాయి. వాటి స్థానంలో కొత్తవి నిర్మిస్తాం. మిర్చి రైతులు పడుతున్న ఇబ్బందులు నేను చూసాను. మీ పెట్టుబడి తగ్గించి, గిట్టుబాటు కల్పించే బాధ్యత నాది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమరేశ్వర దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం. టీడీపీ హయాంలో రూ.24 కోట్లతో నేషనల్ డీఎన్ఏ ల్యాబ్, రీజనల్ కోడింగ్ సెంటర్, పెస్టిసైడ్ ల్యాబ్, ఫర్టిలైజర్ ల్యాబ్ వంటి ల్యాబ్ లకు అవసరమైన భవనాలను కడితే ఈ ప్రభుత్వం వాటిని ప్రారంభించకుండా వదిలేసింది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రారంభిస్తాం.

### వైకుంఠపురం బ్యారేజ పూర్తిచేస్తాం

పెన్నా, గోదావరి అనుసంధానం, రూ.2200 కోట్లతో వైకుంఠపురం బ్యారేజిని ఈ ప్రభుత్వం కోల్డ్ స్టోరేజ్ లో పెట్టేసింది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. పెదకూరపాడు, రుద్రారం గ్రామాలకు ఎతిపోతల పథకాలు నిర్మిస్తాం అని జగన్ హామీ ఇచ్చి ఇంత వరకూ కనీసం మంజూరు కూడా చేయలేదు, మేము అధికారం లోకి వస్తే వెంటనే నిర్మిస్తాం. అమరావతి నుండి బెల్లంకొండ మధ్య డబుల్ రోడ్లు, మాదిపాడు నుండి ముక్కాల వరకూ ఫ్లైఓవర్, మద్దూరు గ్రామంలో ఉన్న కాలువకి ఫ్లైఓవర్ టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తాం.

పెదకూరపాడు పెద్ద మనిషి కొమ్మాలపాటి శ్రీధర్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి ఎలా జరిగింది, ఇప్పుడు ఎలా ఉందో ఒక్క సారి ఆలోచించండి. శాండ్ శంకర్రావు ఇసుక దందా పై ఎన్జీటీలో పోరాడింది కొమ్మాలపాటి శ్రీధర్. కోవిడ్ వచ్చినప్పుడు ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలకు అండగా నిలిచారు. టీడీపీ కార్యకర్తలు, నాయకుల్ని వేధించిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టను, వడ్డీతో సహా చెల్లిస్తా. పెదకూరపాడులో ఉన్నా విదేశాలకి పారిపోయినా పట్టుకొచ్చి లోపలేస్తా. నాలుగేళ్లు ఓపిక పట్టాం. ఇక ఊరుకునేది లేదు. బీ కేర్ ఫుల్. మా నాయకుడు జోలికి వస్తే జరగబోయే పరిణామాలకు జగనే కారణమవుతారు.





## హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలి: అందుకూరు గ్రామస్తులు

పెదకూరపాడు నియోజకవర్గం అందుకూరు గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఎద్దువాగుపైలో లెవల్ చప్టాఉంది. దీని గుండా 5 గ్రామాల వరద నీరు వస్తుంది. వరద ప్రవాహంతో ఇప్పటిదాకా 20 మంది చనిపోయారు. లోలెవల్ చప్టా స్థానంలో హైలెవల్ బ్రిడ్జిని నిర్మించాలి. మా గ్రామంలో స్మశానానికి వెళ్లేందుకు సరైన దారిలేదు... మీ ప్రభుత్వం వచ్చాక రహదారి నిర్మించాలి. గ్రామంలో సైడు కాల్వలు లేకపోవడంతో నీరు నిలిచిపోతోంది. దోమల బెడద ఎక్కువగా ఉంటోంది. అందుకూరు గ్రామం నుండి సత్తెనపల్లి మండలం గోరంట్ల వెళ్లే రోడ్డు సరిగాలేక ఇబ్బందులు పడుతున్నాం. క్రోసూరు నుండి అందుకూరు మీదుగా పెదకూరపాడు వెళ్లేందుకు బస్ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. బస్ సౌకర్యం కల్పించాలి.



### ఎద్దువాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మిస్తాం

ముఖ్యమంత్రి జగన్‌కు ఇసుక దోపిడీపై ఉన్న శ్రద్ధ నదీతీర ప్రాంత ప్రజల సమస్యలపై లేదు. జగన్ అండ్ కో ఇసుక దాహంతో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 61మంది అమాయకులు బలయ్యారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఎద్దువాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మిస్తాం. అందుకూరు స్మశానానికి వెళ్లేందుకు రహదారి ఏర్పాటుచేస్తాం. గ్రామాల్లో నాలుగేళ్లుగా అభివృద్ధి కుంటుపడింది.



రూ.9వేల కోట్ల పంచాయతీ నిధు లను ప్రభుత్వం దొంగిలించింది. టీడీపీ రాగానే గ్రా మంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.జగన్ సీఎం అయ్యాక రాష్ట్రంలో రోడ్లనిర్మాణలు జరగడం లేదు. పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు కూడా ముందుకు రావడం లేదు. దివాలాకోరుపాలనలో రోడ్లపై తట్టమట్టి పోసే దిక్కులేదు. అందుకూరు నుండి గోరంట్ల వెళ్లే రోడ్డును నిర్మిస్తాం. క్రోసూరునుండి అందుకూరు మీదుగా పెదకూరపాడుకు బస్ సౌకర్యం ఏర్పాటు చేస్తాం.

# జగన్ రెడ్డి మాటలు కొండంత-చేతలు గోరంత



- డ్వాక్రా సున్నా వడ్డీ రాయితీ రూ. 3 లక్షలకు కుదించిన జగన్ రెడ్డి సంక్షేమం గురించి మాట్లాడమా?
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష విమర్శ

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మాటలకు, చేతలకు పొంతన ఉండదని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష విమర్శించారు. డ్వాక్రా గ్రూపులకు చంద్రబాబు రూ. 5 లక్షల వరకూ సున్నా వడ్డీ రాయితీ వర్తింపజేస్తే, దానిని రూ. 3 లక్షలకు కుదించిన జగన్ రెడ్డి సంక్షేమం గురించి మాట్లాడటం హాస్యాస్పదమని శిరీష శుక్రవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. డ్వాక్రా గ్రూపులకు చంద్రబాబు రూ. 5 లక్షల వరకూ సున్నా వడ్డీ రాయితీ వర్తింపజేస్తే, మహిళలు పెద్ద ఎత్తున లబ్ధి పొందారు. తాను అధికారంలోకి వస్తే వడ్డీ రాయితీని రూ. 10 లక్షల వరకూ వర్తింపజేస్తానని మేనిఫెస్టో, ఎన్నికల ప్రచారంలో మాయమాటలు చెప్పిన జగన్మోహన్ రెడ్డి తీరా అధికారంలోకి రాగానే మాట తప్పి మడమ తిప్పాడు. టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన రూ. 5 లక్షలు కూడా ఇవ్వకుండా రూ. 3 లక్షలకు కుదించడం మోసకారి సంక్షేమం కాదా? జగన్ రెడ్డి చేసిన మోసం వల్ల పొదుపు మహిళలకు లబ్ధి రూ. 30 వేలకు తగ్గిపోయింది. కోటిమందికి పైగా డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ఆచరణలో జగన్ రెడ్డి మొండిచేయి చూపాడు. డ్వాక్రా సభ్యులు రాష్ట్రంలో కోటిమందికి పైగా ఉంటే 37 లక్షల మందికి రూపాయి కూడా లబ్ధి చేకూరలేదు. అలాగే చేయూత పథకంతో జగన్ రెడ్డి చేతివాటం ప్రదర్శించాడు. పథకం కింద అన్ని కులాలు కలిపి కేవలం 30 లక్షల మందికి మాత్రమే లబ్ధి అంటే మిగిలిన 85 లక్షలమంది సంగతేంటి జగన్ రెడ్డీ? నాలుగేళ్లలో డ్వాక్రా పొదుపు సొమ్మును కాజేసి, అభయహస్తం కింద రూ. 2,110 కోట్లు దారి మళ్లించి, స్త్రీ నిధి పథకాన్ని నిర్వీర్యం చేశారు. ఇది చాలదా జగన్ రెడ్డికి మహిళా సంక్షేమం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో చెప్పడానికి?

మహిళా భద్రత గురించి కూడా ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. దిశా యాప్, దిశా పోలీస్ స్టేషన్ల పేరుతో హడావుడి చేస్తున్న ముఖ్యమంత్రి ఈ నాలుగేళ్లలో మహిళలపై అత్యాచారాలు, లైంగిక దాడులు, అదృశ్యానికి సంబంధించి నమోదైన ఒక లక్షా 22 వేల నేరాలపై ఏం సమాధానం చెప్తారు? సీఎం ఇంటి పక్కన ఎస్సీ యువతిపై గ్యాంగ్ రేప్ జరిగితే నిందితుడు వెంకటరెడ్డిని ఇంతవరకూ అరెస్ట్ చేయలేని జగన్ రెడ్డి మహిళా భద్రత, మహిళా సంక్షేమం గురించి మాట్లాడ్డం విడ్డూరంగా ఉంది. నాసిరకం మద్యంతో మహిళల మాంగల్యాలు తెంచుతున్న జగన్ రెడ్డికి మహిళల గురించి మాట్లాడే హక్కు లేదు. మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం తెలుగుదేశం పార్టీ. వచ్చే ఎన్నికల్లో మహిళలు జగన్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించడం ఖాయం. తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టడం ఖాయమని శిరీష స్పష్టం చేశారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికకు భయపడుతున్న వైసీపీ

- ఇడుపులపాయ సర్పంచ్ ఎన్నికకు టీడీపీ అభ్యర్థి నామినేషన్
- ధ్రువపత్రాలు ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతున్న అధికారులు
- ఇంతకంటే దౌర్భాగ్య పరిస్థితి జగన్‌కు ఉండదని బీటెక్ రవి మండిపాటు



పులివెందుల (చైతన్యరథం): సీఎం జగన్ సొంత ఎస్టేట్ అయిన ఇడుపులపాయ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి టీడీపీ మద్దతుదారులు నామినేషన్ వేస్తే.. వైసీపీ శ్రేణులు ఎందుకు భయపడుతున్నాయని పులివెందుల టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ప్రశ్నించారు. వేంపల్లి ఎంపీడీవో మల్లిఖార్జునరెడ్డి తమ అభ్యర్థికి ధ్రువపత్రాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఎంపీడీవో, స్థానిక సిబ్బంది వైఖరిపై కడప జడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ సీఎం జగన్ తన సొంత నియోజకవర్గంలోనే సర్పంచ్ ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం లేక అడ్డదారులు వెతుకుతున్నారని ఆరోపించారు. ఇంటి పన్నుల చెల్లింపు, కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాల్సిన అధికారులు తప్పించుకుని తిరుగుతున్నారన్నారు. తమ అభ్యర్థి నామినేషన్‌ను పరిశీలనలోనే తిరస్కరించాలని చూస్తే ఇంతకంటే దౌర్భాగ్య పరిస్థితి జగన్‌కు ఉండదని వ్యాఖ్యానించారు. ఇడుపులపాయ సర్పంచ్ ఎన్నికల్లో టీడీపీ గెలుస్తుందన్న భయంతోనే నామినేషన్ తిరస్కరించేందుకు వైసీపీ నేతలు పన్నాగం పన్నుతున్నారని ఆయన ఆరోపించారు.

# టీడీపీ కార్యకర్తలపై వైసీపీ నేతల దాడి



గోరంట్ల (చైతన్యరథం) : శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం వెంకటరమణంపల్లిలో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. ఇళ్ల స్థలాలకు సంబంధించిన అంశంలో వివాదం జరిగి ఘర్షణకు దారితీసింది. ఈ క్రమంలో వైసీపీ నేత దాష్టీకానికి పాల్పడ్డారు. చౌడురెడ్డి అనే వైసీపీ నేత.. ఇతర ప్రాంతాల నుంచి రెండు కార్లలో కొత్త వ్యక్తులను గ్రామానికి పిలిపించి టీడీపీ కార్యకర్తల ఇళ్లపై దాడి చేయించారు. ఇద్దరు మహిళలతోపాటు ఐదుగురిపై విచక్షణారహితంగా కర్రలతో దాడి చేశారు. క్షతగాత్రులను గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్య సేవలకోసం హిందూపురం తరలించారు. పోలీసులు గ్రామానికి చేరుకుని వైసీపీ నేత చౌడు రెడ్డితో పాటు దాడులకు వచ్చిన ఇతర ప్రాంతాల వారిని అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు.

# కనుపూరు చెరువు మట్టి తవ్వకాల వెనుక భారీ కుంభకోణం

- మంత్రి కాకాణి కనుసన్నల్లోనే మట్టి దందా



నెల్లూరు (చైతన్యరథం): కనుపూరు చెరువు మట్టి తవ్వకాల వెనుక భారీ కుంభకోణం ఉందని, మంత్రి కాకాణి కనుసన్నల్లోనే నిత్యం వందలాది టిప్పర్లతో మట్టి దందా సాగుతుందని టీడీపీ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. సీబీఐ విచారణ జరిపిస్తే మట్టి దొంగలెవరో తేలుతుందని, రైతుల పేరుతో దరఖాస్తు చేసిన వారి వివరాలను కోరితే అధికారులు వణికిపోతున్నారని అన్నారు. మట్టి తవ్వకాలకు వచ్చిన దరఖాస్తులు, ఇచ్చిన అనుమతుల వివరాలను బయటపెట్టాలని ఇరిగేషన్ ఎస్ఈ, ఈఈలను టీడీపీ నేతలు నిలదీశారు. కనుపూరు చెరువులో మట్టితవ్వకాలకు సంబంధించిన వచ్చిన దరఖాస్తులు, ఇచ్చిన అనుమతుల వివరాలను బయటపెట్టాలని అధికారులను కోరామని, రాజకీయ అండతోనే కనుపూరు చెరువులో మట్టి దందా కొనసాగిస్తున్నారు. ఇప్పటికే సుమారు 15 లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా మట్టిని దోచేశారు. నాలుగు నెలలుగా కనుపూరు చెరువులో మట్టి దందా జరుగుతుంటే ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కాకాణి గోవర్ధన్ రెడ్డి కళ్లు మూసుకు కూర్చున్నారా ? సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అనుచరులు మట్టి తోలుకుంటుంటే ఆపలేని అసమర్థ పరిస్థితుల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డి ఉన్నాడా? సర్వేపల్లిలో ఎమ్మెల్యే ఎవరు, మంత్రి ఎవరు, అనుమతులు ఎవరు చెబితే ఇస్తున్నారు? కనుపూరు చెరువు మట్టి తవ్వకాలతో వందల కోట్ల కుంభకోణం జరిగింది. మంత్రిగా ఉన్న కాకాణి సీబీఐ విచారణ జరిపించి మట్టిదొంగలెవరో తేల్చాలని కోటంరెడ్డి శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

## చంద్రబాబుపై కేసు నమోదు చేయడం దారుణం : పయ్యావుల కేశవ్



అనంతపురం (చైతన్యరథం): అభివృద్ధి ఆకాంక్ష తప్ప వేరే ఆలోచన చేయని మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేయడం ప్రభుత్వ దురహంకార చర్య అని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం ఆయన కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఓటరు జాబితా సవరణ గురించి సమీక్షించారు. ఇంటింటా ఓటరు సర్వేపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ ప్రభుత్వానికి రాజ్యాంగం మీద నమ్మకం లేదని అన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శనకు వెళుతుంటే భయపడి, హత్యాయత్నం కేసు నమోదు చేసిందని అన్నారు. అధికారంలో ఉన్నాం.. మేము చెప్పినట్లే వినాలి అనే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, నిరంకుశ వైఖరి ఎక్కువ కాలం చెల్లదని అన్నారు. సీఎం జగనకు ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. సమావేశంలో టీడీపీ నాయకులు దేవినేని పురుషోత్తం, విజయ్‌భాస్కర్, రామాంజినేయులు, రేగాటి నాగరాజు, మారెన్న, సుంకరత్నమ్మ, తిమ్మప్ప, సీతారాములు, నెట్టెం రాంబాబు, ఓబన్న, రాజేష్, అల్లాబకాష్, సుదర్శన, సన్నా పాల్గొన్నారు.

## తప్పుడు కేసులపై న్యాయపరంగా పోరాటం చేస్తాం

- అంగళ్లు ఘటనలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డిపై ఏ-11గా కేసు నమోదు
- మండిపడ్డ ఆయన సతీమణి మాధవి



కడప (చైతన్యరథం) : అంగళ్లు ఘటన జరిగిన రోజు తన భర్త హైదరాబాద్‌లో ఉన్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి సతీమణి మాధవి తెలిపారు. ఆ ఘటనతో తన భర్తకు సంబంధం లేకపోయినా ఆయనపై పోలీసులు కేసు పెట్టారని చెప్పారు. కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాధవి మాట్లాడారు. ఈనెల 3న హైదరాబాద్ వెళ్లి.. తిరిగి 7న కడపకు వచ్చామని మాధవి చెప్పారు. పోలీసులు అక్రమంగా కేసు పెట్టిన నేపథ్యంలో సీసీ కెమెరా పుటేజ్, ఇతర ఆధారాలతో కోర్టులో పిటీషన్ వేశామని చెప్పారు. ఘటనాస్థలిలో లేని వ్యక్తిపై హత్యాయత్నం కేసు పెట్టడమేంటని ఆమె నిలదీశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ తరపున కడప లోక్‌సభ స్థానంలో శ్రీనివాసులురెడ్డి పోటీచేయనున్నారని.. అందుకే ఆయన్ను ఎలాగైనా ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో ఎఫ్ఐఆర్‌లో ఏ-11గా చేర్చడం దారుణమన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని చెబితే చిత్తూరు, అన్నమయ్య జిల్లా పోలీసులు తప్పుడు కేసులు పెడతారా? అని ఆమె నిలదీశారు. తప్పుడు కేసులపై న్యాయపరంగా పోరాడతామని మాధవి చెప్పారు.

## ఓటరు జాబితా సవరణపై అప్రమత్తంగా ఉండాలి

- శ్రేణులకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పాశం సునీల్ కుమార్

గూడూరు (చైతన్యరథం): ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో వాలంటీర్ల పాత్ర ఉండకూడదని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా జాబితా సవరణలో అక్రమాలకు పాల్పడితే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయాలని నియోజకవర్గ టీడీపీ నేత పాశం సునీల్‌కుమార్ శ్రేణులకు సూచించారు. గ్రామాల్లో అధికార పార్టీ నేతలు కిందిస్థాయి అధికారులపై ఒత్తిడి తెచ్చి ఓటరు జాబితాలో అవకతవకలకు పాల్పడుతున్నారని, ఇలాంటివి గుర్తించి బీఎల్ఏలు,నాయకులు వెంటనే 9182981134 నంబర్‌కు వాట్సాప్ ద్వారా సమాచారాన్ని పంపించాలన్నారు.

# అత్యున్నత న్యాయస్థానం చొరవ అరణ్యరోదనేనా?

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్, కమిషనర్ల నియామకాలు పారదర్శకంగా, ప్రజాస్వామ్య యుతంగా జరగాలంటూ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును కేంద్రం ప్రభుత్వం కాలరాసింది.దేశ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు దేశ అత్యున్నత న్యాయస్థానం చూపిన చొరవ అరణ్య రోదనగా మిగిలిపోయింది.భారత ప్రధాన ఎన్నికల కమీషనర్, ఇతర కమిషనర్లను ప్రధానమంత్రి, పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్ష నేత,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన త్రిసభ్య కమిటీయే ఎంపిక చేయాలని ఈ ఏడాది మార్చిలో సుప్రీంకోర్టు తన తీర్పులో వెల్లడించింది.ప్రజాస్వామ్యానికి మూల స్థంభం అయిన రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేసి కీలక పీఠాలపై కీలుబొమ్మలను కూర్చోబెడుతున్న ఉదంతాలు పెరిగిపోతున్న తరుణంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కు తూట్లు పొడుస్తూ ఎన్నికల కమిషనర్ల నియామకాల్లో తన అది పత్యాన్నినిలుపుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టడం అత్యంత దుర్మార్గం.అన్ని రాజ్యాంగ బద్ధమైన సంస్థలను తన నియంత్రణలోకి తెచ్చుకు నేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం వ్యవహరిస్తోంది. ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతి పక్షనాయకుడు, సుప్రీం ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)తో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ సిఫారసుల మేరకు కేంద్ర ఎన్నికల కమిషనర్ (సీఈసీ) ఇతర కమిషనర్ల నియామకాన్ని రాష్ట్రపతి చేపట్టాలంటూ ఈ ఏడాది మార్చిలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా రూపొందించిన బిల్లును రాజ్యసభలో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టింది. కమీషనర్ల నియామకాల కమిటీలో సీజేఐ కు పాత్ర లేకుండా చేసి ఆ స్థానంలో క్యాబినెట్ మంత్రికి, అది కూడా ప్రధాని ఎంపిక చేసే మంత్రికి చోటు కల్పించేలా బిల్లు రూపొందించారు. ఈ బిల్లు ప్రకారం సీఈసీ, ఈసీల నియామకానికి ప్రధాని సహా ముగ్గురు సభ్యులతో ఎంపిక కమిటీని ఏర్పాటు చెయ్యనున్నారు. కమిటీ చైర్మన్‌గా ప్రధాని వ్యవహరించ నున్నారు. ఈ చర్య ద్వారా కేంద్రప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను అప్రతిహతంగా విధ్వంసం చేస్తుందని చెప్పడానికి కమీషనర్ల నియామకాల కమిటీలో సీజేఐకు పాత్ర లేకుండా చెయ్యడమే ఉదాహరణ.

కేంద్రప్రభుత్వ కబంద హస్తాల నుడి ఎన్నికల సంఘానికి స్వేచ్ఛ కల్పించడం అత్యవసరం. అందుకు మొదట ఎన్నికల కమీషనర్ల నియామకంలో కేంద్రప్రభుత్వ విశేషాధికారం ఉండకూడదు.ఎన్నికల కమిషన్‌కు స్వతంత్రత, నిష్పాక్షికత ఉండాలని. అందుకే సీజేఐకి కూడా చోటు కల్పించాలని సుప్రీం కోర్టు విస్పష్టంగా తీర్పు ఇచ్చినప్పటికీ కేంద్రం ప్రభుత్వం సంకుచితంగా వ్యవహరించి బిల్లును తెచ్చి సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పును తుంగలో తొక్కింది. నిష్పక్షపాత కమిటీకి సుప్రీంకోర్టు మార్గ దర్శకాలు ఇస్తే కేంద్రం పక్షపాతంతో వ్యవహరించి ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగకుండా ప్రభావితం చేసే ప్రమాదకరమైన బిల్లు ఇది.ప్రజాస్వామ్యయుతంగా, పారదర్శ కంగా, స్వేచ్ఛగా ఎన్నికలు జరగాలంటే స్వతంత్ర ఎన్నికల వ్యవస్థ తప్పని సరి అని జస్టిస్ కెఎం జోసెఫ్ నేతృత్వంలోని సర్వోన్నత న్యాయస్థాన రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పింది. అధికార దుర్వినియోగంతో అధికార పీఠాలను పదిలం చేసుకొంటున్న వారి వికృత పోకడలకు అడ్డుకట్ట వెయ్యాలి అంటే ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలకపాత్ర పోషించే ఎన్నికల సంఘం సర్వ స్వతంత్రంగా ఉండాలి.నిష్పక్ష పాతంగా, సర్వ స్వతంత్రంగా వ్యవహరించాల్సిన అత్యంత కీలక పీఠంపై కీలు గుర్రాలను నియమిస్తే మనం నిర్మించుకున్న ప్రజాస్వామ్య మనుగడ ఏమికావాలి? స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలను సక్రమంగా నిర్వహించాల్సిన ఎన్నికల సంఘం ప్రతిష్ట తిరిగి నిలబడాలి అంటే సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విధంగా న్యాయబద్ధంగా,పారదర్శక పద్ధతిలో ఎన్నికల కమీషన్ల నియామకం జరగాలి. కానీ కేంద్ర ప్రభుత్వం కమీషనర్ల నియామకంలో సీజేఐకి చోటు లేకుండా రాజ్యసభలో బిల్లు పెట్టడంతో దేశ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు దేశ అత్యున్నత న్యాయస్థానం చూపిన చొరవ అరణ్య రోదనగా మిగిలిపోయింది.

ఎన్నికల కమీషన్ల నియామకం, ప్రవర్తనపై ఎప్పటి నుంచో దేశ వ్యాప్త చర్చజరుగుతుంది.గత కొంత కాలంగా ఎన్నికల కమీషన్ల నియామకమే లోప భూయిష్టంగా మారెంది. ఈసీల నియామకం వివాదం కాకుండా ప్రత్యేక యంత్రాంగం వుండాలన్న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయం నెరవేరక దొడ్డి దారి నియామకాలు జరుగుతున్నాయి.రాజకీయ, రాగ ద్వేషాలకు అతీతంగా వ్యవహరించే స్వతంత్ర నిర్ణయాలు తీసుకోగలిగే వ్యక్తులు ఎన్నికల కమీషనర్ కావాలి. ప్రధాన మంత్రి, లోక్ సభలో ప్రతిపక్ష నేత,భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యులు ద్వారా ఎన్నికల కమీషనర్లను ఎంపిక చెయ్యాలని ఎన్నో ఎళ్ల క్రితమే లా కమీషన్ కూడా సిఫార్సు చేసింది. ఈసీల నియామక విధానాన్ని పక్షపాత రహితంగా మార్చాలని ఈసీ పదవుల భర్తీలలో విపక్షాలకు భాగ స్వామ్యం కల్పించాలని 2012 లో బిజెపి అగ్రనేత ఎల్ కె అద్వానీ అప్పటి ప్రభుత్వాన్ని కోరారు.మూడింటా రెండొంతుల మెజారిటీ తో పార్లమెంట్ ఆమోదించిన వ్యక్తులనే కమిషనర్లుగా నియమించాలని సభ సభ్యులు ఆచార్య సక్సేనా సూచించారు. ఎన్నికల కమీషన్ వ్యవస్థీ కృత మార్పులు అని వార్యమని సామాజిక వేత్తలు,మేధావులు అభిప్రాయపడ్డారు నీతివంత మైన పాలనకు బాటలు వెయ్యాల్సిన ఎన్నికల వ్యవస్తే మన దేశంలో భ్రష్టు పట్టి పోవడం అత్యంత బాధాకరం.

దేశంలో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే దుర్రాజకీయం రాజ్యమేలుతుంది. ప్రజాస్వామ్య ఫలాలను ఆభగా భోంచేయ్యడానికి అలవాటు పడ్డాయి కొన్ని రాజకీయ పార్టీలు.భారత రాజ్యాంగమనే అద్భుతమైన ఆలయాన్ని నిర్మించుకొన్నాము.మన భారత దేశంలో రాజ్యాంగ వ్యవస్థలు 20వరకు వున్నాయి. వాటిలో ప్రధాన మైనది ఎన్నికల కమీషన్. దీనికి ప్రజాస్వామ్య వ్యవస్థని కంటికి రెప్పలా సర్వ స్వతంత్రంగా, స్వేచ్ఛగా, నిష్పక్ష పాతంగా ఎన్నికలు నిర్వహించే బలమైన అధికారం వుంది.కానీ ఎన్నికల సంఘం ప్రవర్తన పై దేశంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది.అన్ని పక్షాలను సమానంగా చూడాల్సిన ఎన్నికల సంఘం అధికార పక్షాన్ని ఒక విధంగా, ప్రతి పక్షాలను మరొక విధంగా చూస్తుంది.ఆంధ్రప్రదేశ్ లో 2019 లో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం ఏ విధంగా వ్యవహరించిందో దేశ ప్రజలందరూ చూసారు.

నేడు ఎన్నికల సంఘాలు కీలు గుర్రాలుగా మారి అధికారంలో వున్న పార్టీలకు అడుగులకు మడుగు లొత్తుతూ రాజ్యాంగం ఇచ్చిన అధికారాలను తాకట్టు పెడుతున్నారు. అన్నీ రాజకీయ పక్షాలను సమానంగా చూడటం ఎన్నికల సంఘం భాధ్యత. కానీ అధికారంలో వున్న వారికి అనుకూలంగా వ్యవహరించే టట్లు అయితే ఇక ఎన్నికలు ఎందుకు?ఎన్నికల వ్యవస్థ ఎందుకు? భారత ప్రజాస్వామ్యాన్నికాపాడుకోవడం తక్షణావసరంగా మారింది. సమాజశ్రేయాన్ని,దేశాభివృద్ధిని కాక్షించే వారికి స్వతంత్రత, స్వేచ్ఛాయుత ఎన్నికల వ్యవస్థే భరోసాగా నిలిస్తుంది. ప్రజాతంత్ర వ్యవస్థ ధ్వంసం అవుతుందని అందుకు ఎన్నికల సంస్కరణలు తప్పని సరి అని మాజీ ఎన్నికల కమిషనర్ టీఎన్ శేషన్ ఎప్పుడో పునరుద్ఘాటించారు. శేషన్ పదవీకాలంలో రాజకీయ పార్టీలను ప్రభుత్వాలను వణికించారు. ఎన్నికలను న్యాయబద్ధంగా,పారదర్శకంగా నిర్వహించడానికి అయన కృషి చేశారు. ఎన్నికల కమీషన్ కేంద్ర ప్రభుత్వ జేబు సంస్థ కానే కాదని ప్రజలకు మొదటిసారి తెలియ చెప్పిన వ్యక్తి టి ఎన్ శేషన్. ఎన్నికల ప్రక్రియను పరిహసిస్తున్న అనేక అన్యాయాలకు, అక్రమాలకు తన జమానాలో అడ్డుకట్ట వేశారు. ఎన్నికల కమీషనర్ల నియామకంలో లొసుగుల కారణంగా ఎన్నికల కమీషన్ స్వతంత్రకు,ప్రజాస్వామ్యానికి పెను ముప్పు వాటిల్లుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సుప్రీంకోర్టు సూచనలే శిరోధార్యం అని దేశ ప్రజలు అభిప్రాయం పడుతున్నారు. సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విధంగా న్యాయబద్ధంగా,పారదర్శక పద్ధతిలో ఎన్నికల కమీషన్ల నియామకం జరగాలి.అన్ని రాజ్యాంగ వ్యవస్థలను ఒక వ్యూహం ప్రకారం కబళిస్తున్న మోదీ ప్రభుత్వం ఎన్నికల కమీషన్ కూడా వదిలి పెట్టకుండా కబళిస్తున్నారు.అనేక ప్రజాస్వామ్య దేశాలు రాజ్యాంగ వ్యవస్థలు బలోపేతమే లక్ష్యంగా ఎప్పటికప్పుడు పటిష్ట సంస్కరణలు చేపడుతున్నాయి. కానీ మన దేశంలో సంకుచిత రాజకీయంతో ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తున్నారు. రాజకీయ నాయకులు చేసే ప్రజాస్వామ్య దోపిడీకి అడ్డుకట్ట పడాలి అంటే సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విధంగా ఎన్నికల కమీషనర్ల నియామకం జరగాలి. ఎన్నికల కమీషన్ల నియామకాల్లో అధికారపక్షం ఇష్టా రాజ్యానికి అడ్డుకట్ట వేసిననాడే స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు బాటలు పడతాయి.ఏది ఏమైనా దేశ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు దేశ అత్యున్నత న్యాయస్థానం చూపిన చొరవ అరణ్య రోదనగా మిగిలిపోయింది.

## రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

### కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన పలువురు



నెల్లూరు (చైతన్యరథం): కష్టపడి పనిచేసే ప్రతిఒక్కరికి పార్టీలో సుముచిత స్థానం ఉంటుందని, 2024 ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతిఒక్కరు పనిచేయాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం తమ్మిశెట్టి హరి, ప్రభుసాయి అధ్వర్యంలో సుమారు 200 మంది టీడీపీలో చేరారు. వారికి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రాష్ట్రాభివృద్ధి సాధించాలంటే అది ఒక్క టీడీపీతోనే సాధ్యమని, రాష్ట్రంలో అరాచకం రోజు రోజుకు పెరిగిపోతుందన్నారు. మహానాడు వేదికగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఎక్కడికక్కడ ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కష్టకాలంలో ఎంతోమంది ముందుకు వచ్చేసి తెలుగుదేశం పార్టీలో చేరడం శుభపరిణామమన్నారు. పార్టీ పటిష్టతకు కష్టపడి పనిచేసే ప్రతిఒక్కరికి గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు, నేతలు పాల్గొన్నారు.



## జగన్ కాళ్ల దగ్గర దళితుల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టిన మంత్రి విశ్వరూప్

- వైసీపీ నేతలకు జగన్ కాళ్లు మొక్కటం కనీస అర్హతగా మారింది
- మాజీ మంత్రి జవహర్ మండిపాటు

అమరావతి (చైతన్యరథం): దళితుల పట్ల జగన్ వైఖరి తేటతెల్లమైందని మాజీ మంత్రి జవహర్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విశ్వరూప్ మోకాళ్లపై నిలబడి దళితుల ఆత్మగౌరవం పోగొట్టారని మండిపడ్డారు. దళితులు అమలాపురం వేదికగా అవమానించబడ్డారన్నారు. దళిత నాయకత్వం సైతం ద్వితీయ పౌరులుగా వుండటం మామూలేనని చెప్పారు. జగన్ దళితులకు గౌరవం ఇవ్వడని తేలిపోయిందన్నారు. మంత్రి నారాయణస్వామి పెద్దిరెడ్డి పాలేరు.. మంత్రి వేణుగోపాల్ వైవీ సుబ్బారెడ్డి పాలేరు అని ఎద్దేవ చేశారు. వైసీపీ నేతలకు జగన్ కాళ్లు మొక్కటం కనీస అర్హతగా వుందన్నారు. మీ పదవుల కోసం దళితులను అవమానిస్తూ పాలన చేస్తున్నారని మండిపడ్డారు. దళితులను చంపిన ఎమ్మెల్సీ జగన్ పక్కన కూర్చుంటారని ధ్వజమెత్తారు. దళిత మంత్రులు జగన్ ముందు నిలబడడం, మోకాళ్లపై వుండటం కొత్తకాదన్నారు. ఇప్పటికైనా దళితులు అర్థం చేసుకుని జగన్‌కు దూరంగా ఉండాలని జవహర్ హితవు పలికారు.



## వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదు

గూడూరి ఎరిక్షన్‌బాబు మండిపాటు



ఎర్రగొండపాలెం (చైతన్యరథం): టీడీపీతోనే రాష్ట్రంలో మహిళలకు సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. ఎర్రగొండపాలెం మండలంలోని చెర్లోతాండ లో గురువారం సాయంత్రం టీడీపీ 'మహాశక్తి' కార్యక్రమంలో పాల్గొని మాట్లా డారు. నాలుగేళ్లగా రాష్ట్రంలో అధికారం ఉన్న వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదన్నారు. నియోజకవర్గానికి తాగునీరు, సాగునీరు ఇచ్చే వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేయకుండా నిర్లక్ష్యం చేసి ఈ ప్రాంత ప్రజలకు కరువు పరిస్థితులను కల్పించారన్నారు. ఏ గ్రామంలోకి వెళ్లినా, తాగునీటి వ్యథలే తప్ప ప్రజలు సంతోషంగాలేరన్నారు. చంద్రబాబునాయుడు 2024లో ముఖ్యమంత్రి అయితే మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, అమ్మకువందనంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15 వేలు చొప్పున, 18నుంచి 50 సంవత్సరాల లోపు మహిళలకు నెలకు రూ.15 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఎక్కడికైన ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందని చంద్రబాబు ప్రకటించారన్నారు. మహిళలకు రక్షణ, సంక్షేమం కావాలంటే టీడీపీ ఓట్లు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ మహాశక్తి కార్యక్రమంలో టీడీపీ పరిశీలకులు వేములకొండ శ్రీనివాసరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వి.రమణమ్మ, టీడీపీ మండల అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, మాజీ అధ్యక్షుడు కామేపల్లి వెంకటేశ్వర్లు, రైతు అధ్యక్షుడు చిట్యాల వెంగళరెడ్డి, టీడీపీ ముఖ్యనాయకులు తోట మహేష్, వేగినాటిశ్రీను, పాలడుగు వెంకటేశ్వర్లు, కంచర్ల సత్యనారాయణగౌడ్, ఎం.మంత్రునాయక్, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, కొత్తభాస్కర్, చేదూరి కిశోర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు పెట్టేందుకే ఎమ్మెల్యే పర్యటన

**- ముందస్తు ప్రణాళికలో భాగంగానే పోలీసుల మోహరింపు మండిపడ్డ కే.ఈ శ్యామ్ కుమార్**



పత్తికొండ (చైతన్యరథం) : టీడీపీకి కంచుకోటగా ఉన్న గ్రామంలో అక్రమ కేసులు పెట్టాలనే కోణంలోనే ఎమ్మెల్యే శ్రీదేవి పుచ్చకాయలమడ గ్రామ పర్యటన జరిగిందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కే.ఈ.శ్యామ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ అధికారిక పర్యటనకు ఎమ్మెల్యేలు సాధారణంగా అధికారులు సిబ్బందితో పర్యటిస్తారన్నారు. అయితే పుచ్చకాయలమడ పర్యటనలో ముందస్తుగా గ్రామంలో వందల మంది పోలీసులను మోహరింపచేశారని, ఐదు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలను వందల మందిని గ్రామానికి ఎమ్మెల్యే ఎందుకు తీసుకెళ్లారో చెప్పాలన్నారు. నాలుగున్నర ఏళ్ల కాలంలో తమ గ్రామానికి ఏం చేశారో చెప్పాలని ప్రజలు ప్రశ్నించడం నేరంగా చూపడం దారుణం అన్నారు. వందల మందితో గ్రామంలో అంతా అలజడి సృష్టించిన ఎమ్మెల్యే తమ గ్రామానికి ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించిన గ్రామస్తులపై రాత్రికి రాత్రి నాన్ బెయిలబుల్ కేసులు పెట్టించడం దారుణమన్నారు. గ్రామంలో టీడీపీ ఆధిపత్యం తగ్గించాలన్న పథకం ప్రకారమే ఎమ్మెల్యే కార్యక్రమం సాగిందని, అక్రమ కేసులకు గురైన గ్రామస్తుల తరపున తాము న్యాయపోరాటం చేస్తామని, కోర్టు ద్వారా న్యాయం కోసం పోరాడుతామన్నారు.

## పొలిటికల్ విద్యార్థులచే మహాశక్తి పథకంపై ప్రజలకు అవగాహన

**- కడియంలో వినూత్న కార్యక్రమానికి టీడీపీ శ్రీకారం**



కడియం (చైతన్యరథం) : టీడీపీ మహానాడు వేదికగా విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగమైన మహాశక్తి పథకం పేద మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని టీడీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి మజ్జి పద్మావతి వ్యాఖ్యానించారు. శుక్రవారం కడియం గ్రామంలో నేడు ఇంటింటికీ మహాశక్తి కార్యక్రమం చేపట్టారు. రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశాలు మేరకు... రాష్ట్ర కార్యదర్శి ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్యప్రసాద్ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి ఆధ్వర్యంలో వినూత్నంగా మహాశక్తి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కడియం గ్రామంలో పొలిటికల్ కోర్సులు చదువుకున్న విద్యార్థినులచే ప్రతి ఇంటింటికి తిరిగి మహాశక్తి పథకాలపై అవగాహన కల్పించే విధంగా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన వాలంటీర్లకు దీటుగా చదువుకున్న విద్యార్థినులచే మహాశక్తి కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన మత్స్యకారనేత



నాగాయలంక (చైతన్యరథం): ఎదురుమొండి గ్రామానికి చెందిన మత్స్యకార నేత, ప్రముఖ వ్యాపారవేత్త నాయుడు సీతా రామరాజు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ సమక్షంలో ఆయన టీడీపీలో చేరగా, మండలి బుద్ధప్రసాద్ ఆయనకు పసుపు కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మండవ బాలవర్ధి రావు, తుమ్మల చౌదరి బాబు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మత్స్యకార నేత లఖనం నాగాంజనేయులు, భావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయభాస్కర్, తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు బండే కనకదుర్గ, విశ్వనాధపల్లి పాప, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను దగా చేసిన జగన్‌రెడ్డి

**- ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కాకు మల్లికార్జున యాదవ్**



విజయవాడ (చైతన్యరథం): ప్రతిష్ఠాత్మకమైన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవిని బీసీలకు ఇస్తానని చెప్పి జగన్‌రెడ్డి మోసం చేసి, రెండుసార్లు తన సొంత సామాజికవర్గానికే (రెడ్లకు), సొంత మనుషులకు కట్టబెట్టడాన్ని నిరసిస్తూ జిల్లా పార్టీ కార్యాలయం ఆవరణలో ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ ఆధ్వర్యంలో ఆందోళన వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి బీసీలను నమ్మించి మోసం చేస్తున్నాడని అన్నారు. విధులు, నిధులు లేని పదవులు బీసీలకు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నాడని, జగన్ రెడ్డికి బీసీలు అంటే చిన్న చూపు అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు హయాంలో టీటీడీ చైర్మన్ పదవి బీసీలు ఆయన కాగిత వెంకట్రావు, చదలవాడ కృష్ణమూర్తి, పుట్టా సుధాకర్ యాదవులకు ఇచ్చి బీసీల ఆత్మ గౌరవాన్ని కాపాడిన ఘనత తెలుగుదేశం పార్టీది అన్నారు. అంతే కాకుండా ఏపీఐఏసీ చైర్మన్, ఏపీ ఆర్టీసీ చైర్మన్,తుడా చైర్మన్ పదవులు బీసీ, ఎస్సీలకు ఇచ్చిన ఘనత కూడా చంద్రబాబుకే దక్కుతుందన్నారు. నామినేటెడ్ పదవులు అన్నింటలో జగన్ రెడ్డి తన సొంత సామాజిక వర్గానికి కట్టబెట్టి సామాజిక న్యాయం చేస్తున్నానని ఉకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నాడని ఎద్దేవా చేశారు. సలహాదారుల నియామకంలో కూడా రెడ్లకే ప్రాధాన్యత ఇచ్చి బీసీలను మోసం చేశాడన్నారు. ఇప్పుడు జగన్ రెడ్డి మొదట తన సొంత చిన్నాన్న వైవి సుబ్బారెడ్డికి, రెండో విడత భూమన కరుణాకర్ రెడ్డికి టీటీడీ చైర్మన్ పదవి కట్టబెట్టడం చూస్తే ఇది ఏ రకం సామాజిక న్యాయం ప్రజలకు తెలియజేయాలన్నారు. జగన్ రెడ్డికి టీటీడీ చైర్మన్ పదవికి బీసీలు పనికిరారా? ఇదేనా సామాజిక న్యాయం? ఇదేనా బీసీలకు అండగా నిలవడం అని ప్రశ్నించారు.

వైసీపీ పార్టీలో ఉన్న బీసీలకు జగన్ రెడ్డి చేస్తున్న ద్రోహం కనబడడం లేదా అని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి కి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే టీటీడీ చైర్మన్ పదవిలో బీసీని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నగరాల సాధికారిక కన్వీనర్ మరుపిల్ల తిరుమలేష్, రాష్ట్ర బీసీ గౌడ్ సాదికారిక కార్యదర్శి బొల్లా వెంకటేశ్వరరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ పదవికి బీసీలు అర్హులు కాదా?

**- హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్న వైకాపా ప్రభుత్వం.**
**- కలియుగ వైకుంఠ దేవుడుని బీసీలకు దూరం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి**



అనంతపురం (చైతన్యరథం) : తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ స్థానాన్ని బీసీలకు కేటాయించక పోవడంపై టీడీపీ బీసీ సెల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక అనంతపురం నగరంలో ఎన్టీఆర్ విగ్రహం ఎదుట ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీనరసింహులు, రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, నగర అధ్యక్షులు సిమెంట్ పోలన్నలు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.. టీటీడీ చైర్మన్ గా బీసీలు అర్హులు కాదా? అని ఆయనను సూటిగా ప్రశ్నించారు. గత తెలుగుదేశం పార్టీ పాలనలో బీసీ సోదరులకు నారా చంద్రబాబు నాయుడు టీటీడీ చైర్మన్‌గా నియమించారన్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం తన సామాజిక వర్గం వారికే కేటాయించడం బీసీలను, ఎస్సీ,ఎస్టీలను అవమానపరచడమేనన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి బీసీలకు తీరని అన్యాయం చేయడం జరుగుతుందన్నారు. 139 కులాలకు 56 కార్పొరేషన్లు పెట్టిన బీసీ కులాల సోదరీ, సోదరులకు ఒక నయా పైసా రుణం మంజూరు చేయక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశీ విద్య, కళ్యాణమస్తు తదితర సంక్షేమ పథకాలలో బీసీ లకు తీవ్ర అన్యాయం జరిగిందని వాపోయారు. స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ ద్వారా బీసీలకు దక్కాల్సిన 16,800 రాజ్యాంగబద్ధ పదవులను దూరం చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఇలా వైకాపా పార్టీ బీసీలను అణగదొక్కడం జరుగుతుందని, రాబోయే ఎన్నికల్లో బీసీలు వైకాపా ప్రభుత్వాన్ని కూలదోస్తారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు స్వామి దాస్ తన సంఘీభావాన్ని ప్రకటించారు.

తెలుగుదేశం పార్టీ రూరల్ మండలం కన్వీనర్ జింక సూర్యనారాయణ, టీడీపీ బీసీ సెల్ జిల్లా నాయకులు గంగవరం బుజ్జి కనుమ చౌదయ్య, కొయ్యగుర్ల పెద్దన్న, కుమ్మర రామాంజనేయులు, శాలివాహన సాధికారిక రాష్ట్ర డైరెక్టర్ ఓబుళపతి, నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షులు కడియాల కొండన్న, మల్లికార్జున, బెస్త వెంకటేష్ చంద్రయుడు పెద్ద నాగముని, నరేంద్ర యాదవ్, నరసింహులు, లోలూరు నారాయణస్వామి, పుల్లన్న, తెలుగురైతు నాయకులు శ్రీనివాసులు,వాల్మీకి బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

**ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో**

## ఉచిత కుట్టు శిక్షణ, మిషన్ల పంపిణీ

**- నారా లోకేష్ స్ఫూర్తితో కందుకూరులో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నాం**



కందుకూరు (చైతన్యరథం): ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం కందుకూరులో ఏర్పాటు చేస్తున్నట్లు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కొక్క బ్యాచ్ కు రెండు నెలల చొప్పున నిరంతరంగా ఉచిత శిక్షణ ఇస్తామని తెలిపారు. అనంతరం సర్టిఫికెట్‌తో పాటు ఉచితంగా కుట్టు మిషన్లు కూడా పంపిణీ చేస్తామని చెప్పారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలో స్త్రీశక్తి పేరుతో ఇలాంటి కార్యక్రమాన్ని కొనసాగి స్తున్నారని, అదే స్ఫూర్తితో కందుకూరు నియోజకవర్గంలో శిక్షణ కేంద్రాన్ని ప్రారం భించబోతున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. ఆసక్తిగల వారు ఎవరైనా, పార్టీలతో సంబంధం లేకుండా శిక్షణ పొందవచ్చన్నారు.

శిక్షణ తీసుకో వాలనుకునే వారు, ఆయా వార్డులు, గ్రామా లలోని టీడీపీ నాయకుల వద్ద పేర్లు నమోదు చేసుకోవా లని కోరారు. ఇతర వివరాలకు 74168 49222 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని నాగేశ్వరరావు సూచించారు.

## పనులెప్పుడు చేస్తావ్? మిస్టర్ కైలే అనిల్ కుమార్

**- గోదాము శంకుస్థాపనకు రెండేళ్లు పూర్తి అయిన ముందుకు సాగని పనులు**
**- అయ్యంకిలో విత్తనాల గోదాము పనుల్ని పరిశీలించిన వర్ల కుమార్ రాజా..**

పామర్రు (చైతన్యరథం) : రైతులకు అండగా నిలిచే పనులంటే తమకు మాచెడ్డ చిరాకు అన్నట్లుంది ప్రభుత్వ వ్యవహారం. రెండు సంవత్సరాల క్రితం మొవ్వ మండలం అయ్యంకి గ్రామంలో శంకుస్థాపన చేసిన గోదామును తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా పరిశీలించారు. రోజులు గడుస్తున్నా పనులెందుకు ముందుకు సాగడం లేదో ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కమిషన్ల కక్కుర్తికి గోదాము పనులు పిల్లర్ల దశలోనే నిలిచిపోయాయన్నారు. ఇదేనా అభివృద్ధి పనులపై, రైతుల సమస్యలపై ఉన్న చిత్తశుద్ధి అని ప్రశ్నించారు. ఈ దిక్కుమాలిన జగన్‌రెడ్డి పాలనలో ఎన్ని వార్షికోత్సవాలు పూర్తైనా.. రైతులకు ఒరిగేదేమీ లేదు లేదన్నారు. శంకుస్థాపనలు తప్ప పనులు పూర్తి చేయలేనందుకు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ సిగ్గుపడాలన్నారు. రైతులకు జరిగే మేలుకంటే.. తన అవినీతి సొమ్ము పెంచుకోవడంపైనే ఎమ్మెల్యేకి ఎక్కువ శ్రద్ధ అని, గత నాలుగేళ్లుగా చేసిన ప్రతి అవినీతినీ బయట పెడతామని, మేం అధికారంలోకి వచ్చాక నీవు చేత్తులేత్తిసిన ప్రతి పనినీ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు బాసటగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, మండల కార్యదర్శి తులసి దాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాజులపాటి వెంకటేశ్వరరావు, రాజులపాటి పేద మస్తాన్, మోపిదేవి ప్రసాద్, బొల్ల వెంకటేశ్వరరావు, యం. నాగరాజు, రాజులపాటి స్వామి, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్కూల్‌లో స్పృహ తప్పి పడిపోయిన విద్యార్థులు

- 24 మందికి రెండు ఆస్పత్రుల్లో చికిత్స
- విద్యార్థుల పరిస్థితి క్షేమంగానే ఉందని వెల్లడి

ఢిల్లీ : నైరుతి ఢిల్లీలోని నారాయణ విహార్ ప్రాంతంలో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీకి చెందిన పాఠశాలలో శుక్రవారం ఈ ఘటన చోటు చేసుకుంది. రోజూ లాగానే పాఠశాలకు వచ్చిన విద్యార్థులు ఎవరి తరగతి గదుల్లో వారు పాఠాలు వింటున్నారు. ఇంతలోనే అందులోని కొంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దాదాపు 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై.. స్పృహ తప్పి పడిపోయారు. దీంతో వెంటనే పాఠశాల సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. స్పృహ తప్పి పడిపోయిన విద్యార్థులను దగ్గర్లో ఉన్న ఆస్పత్రులకు తరలించారు.

మొత్తం 24 మంది విద్యార్థుల్లో 19 మంది విద్యార్థులను రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రికి, మరో 9 మంది విద్యార్థులను ఆచార్య శ్రీ భిక్షు హాస్పిటల్‌కు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం విద్యార్థులు అందరూ క్షేమంగా ఉన్నారని.. ఆస్పత్రి వర్గాలు వెల్లడించడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. అయితే ఆ పాఠశాలకు సమీపంలో గ్యాస్ లీక్ జరిగి ఉంటుందని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీంతో వారు రంగంలోకి దిగి ఘటనకు కారణాలేంటో విశ్లేషించే ప్రయత్నాలు ప్రారంభించారు. ఢిల్లీ ఆరోగ్యశాఖ, విద్యాశాఖ అధికారులు రంగంలోకి దిగి.. పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

## సినీ నటి జయప్రదకు ఆరు మాసాల జైలు శిక్ష

- చెన్నైలో థియేటర్ నిర్వహించిన జయప్రద
- కార్మికుల ఈఎస్ఐ బకాయిలపై కోర్టులో కేసు
- మరో ముగ్గురికి శిక్ష విధించిన ఎగ్మోర్ కోర్టు



చెన్నై : ఓ కేసులో మాజీ ఎంపీ, ప్రముఖ సినీ నటి జయప్రదకు చెన్నై కోర్టు ఆరు మాసాల జైలు శిక్షను విధించింది. ఇదే కేసులో మరో ముగ్గుర్ని కూడా దోషులుగా నిర్ధారించిన ఎగ్మోర్ కోర్టు.. శిక్ష ఖరారు చేసింది. దోషులకు రూ.5 వేల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. కేసు వివరాల్లోకి వెళ్తే.. చెన్నై నగరంలోని రాయపేట అన్నా రోడ్డులో రామ్ కుమార్, రాజబాబుతో కలిసి ఆమె సినిమా థియేటర్‌ను నడిపిస్తున్నారు. ఆ థియేటర్‌లో పనిచేస్తున్న కార్మికులు తమ నుంచి వసూలు చేసిన ఈఎస్ఐ మొత్తాన్ని చెల్లించలేదని కార్మిక బీమా రాజ్య బీమా సంస్థకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈఎస్ఐ సంస్థ ఎగ్మోర్ కోర్టులో కేసు దాఖలు చేసింది.

దీనిపై విచారణ చేపట్టిన కోర్టు.. నటి జయప్రద, రామ్ కుమార్, రాజబాబులకు నోటీసులు జారీచేసింది. అయితే, తమకు వ్యతిరేకంగా దాఖలైన కేసును కొట్టివేయాలని మద్రాసు హైకోర్టును జయప్రద ఆశ్రయించారు. అయితే, ఆమె అభ్యర్థనను మద్రాస్ హైకోర్టు తిరస్కరించింది.

కార్మికుల పిటిషన్‌ను విచారించిన ఎగ్మోర్ కోర్టు.. శుక్రవారం తీర్పు వెలువరించింది. జయప్రదతో పాటు మరో ముగ్గుర్ని దోషులుగా నిర్ధారించిన కోర్టు.. వీరికి ఆరు మాసాల జైలు శిక్షను విధించింది.

మణిపూర్ మండుతుంటే..

# లోక్ సభలో ప్రధాని జోకులు వేయటం సరికాదు

- మణిపూర్ సమస్యను మోదీ సీరియస్‌గా తీసుకోలేదన్న రాహుల్ గాంధీ
- ఇండియా అన్న ఒక ఉన్నత భావనను బీజేపీవారు మణిపూర్‌లో చంపేశారు
- భరతమాత గురించి అనుచితంగా మాట్లాడలేదన్న కాంగ్రెస్ నేత



న్యూఢిల్లీ : లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చకు గురువారం ప్రధానమంత్రి మోడీ సమాధానం ఇచ్చేటప్పుడు ఆయన భాష, ప్రవర్తన తీవ్ర ఆక్షేపణీయంగా ఉన్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో శుక్రవారం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ... ఒకపక్క మణిపూర్ మండుతుంటే లోక్ సభలో ప్రధాని జోకులు వేయ టం, నినాదాలివ్వటం ఉచితం కాదని.. ప్రధాని పదవి గౌరవాన్ని తగ్గించే విధంగా ఉన్నాయని రాహుల్ అన్నారు.మన దేశం పేరు 'ఇండియా' ఒక ఉన్నతమైన భావన అని.. దాన్ని మణిపూర్ లో బీజేపీవారు చంపేశారని.. అందుకనే 'భరతమాత'ను చంపేశారని తాను లోక్‌సభలో మాట్లాడుతున్నప్పుడు వ్యాఖ్యానించానని.. తానేమీ అనుచిత వ్యాఖ్యలు చేయలేదని రాహుల్ సమర్థించుకున్నారు.

ప్రధాని కోరుకుంటే మణిపూర్ లో జరుగుతున్న హింసను వెంటనే అదుపు చేయొచ్చని.. కాని ఆయనకు అట్టి కోరిక లేదని.. దానికి కారణాలు తనకు తెలిసినా బహిరంగం చేయలేనని రాహుల్ గాంధీ తెలిపారు. తన మణిపూర్ పర్యటన సందర్భంగా మైతీలు ఉండే ప్రాంతానికి వెళ్లినప్పుడు తన భద్రతా సిబ్బందిలో కుకి జాతికి చెందినవారుంటే చంపేస్తాం అన్నారని.. అదేవిధంగా కుకీలు కూడా అన్నారని.. కనుకనే భరతమాతను చంపేశారని అన్నానని ఆయన వివరించారు.

ప్రధానమంత్రి దేశానికి ప్రాతినిథ్యం వహిస్తారని ఆ పదవిని చేపట్టినవారు రాజకీయాలను పక్కన పెట్టి ఉన్నతంగా మాట్లాడాలని, మోదీ తీరు దీనికి వ్యతిరేకంగా ఉంటోందని రాహుల్ అన్నారు.

భారత సైన్యం అంటే మనకెంతో గౌరవమని.. మణిపూర్ లో హింసను అదుపుచేసే బాధ్యతను వారికి అప్పగిస్తే రెండు రోజుల్లో వారు విజయం సాధించేవారని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

గురువారం లోక్ సభలో భరతమాత గురించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మోదీ తీవ్రంగా ధ్వజమెత్తారు. అనంతరం రాహుల్ వ్యాఖ్యలను సభ రికార్డుల నుంచి స్పీకర్ తొలగించారు. భరతమాత పేరును ఆ విధంగా తొలగించటం ఇదే మొదటిసారని రాహుల్ గాంధీ ఆక్షేపించారు.

# పార్లమెంట్ ఉభయ సభల నిరవధిక వాయిదా



న్యూఢిల్లీ : వాడి, వేడిగా సాగిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు శుక్రవారం ముగియడంతో ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. నాలుగు నెలలుగా కొనసాగుతున్న మణిపూర్ హింసా కాండ ఉభయ సభలను కుదిపివేసింది. మణిపూర్ సమస్యపై ప్రధాని ప్రకటన చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించక పోవటంతో పలురోజులు సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగింది. ఈ అంశంపై ప్రధానిని మాట్లాడించేందుకు లోక్ సభలో ప్రతిపక్షాలు వ్యూహాత్మకంగా ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఈ తీర్మానంపై మూడు రోజులు చర్చ అనంతరం ప్రధాని మోడీ గురువారంనాడు సుదీర్ఘమైన సమాధానమిచ్చారు. సభా నియమాలను ఉల్లంఘించి ప్రవర్తించినదుకు లోక్ సభలో కాంగ్రెస్ పక్ష నాయకుడు అధీర్ రంజన్ చౌదరి.. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు ఆప్ పార్టీకి చెందిన సంజయ్ సింగ్ సస్పెన్షన్ కు గురయ్యారు. అదే పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు రాఘవ చద్దా కొంతమంది సభ్యుల సంతకాలను ఫోర్జరీ చేసి ఒక నోటీసు ఇచ్చాడన్న ఆరోపణతో సస్పెన్షన్ కు గురయ్యారు.

ఈ సమావేశాల సందర్భంగా.. రాజ్యసభ నిర్దిత కాలంలో 63 శాతం మేరకు పనిచేసినట్లు, లోక్ సభ 45% మేరకు పనిచేసినట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. 23 బిల్లులను రెండు సభలు ఆమోదించాయి. సమావేశాల ఆఖరి రోజున నేర న్యాయ వ్యవస్థ సమగ్ర ప్రక్షాళనకు కేంద్ర ప్రభుత్వం మూడు బిల్లులను లోక్ సభలో ప్రవేశ పెట్టటం విశేషం.

## మహిళా బిల్లుపై బీజేపీ, కాంగ్రెస్‌ను నిలదీసిన ఎమ్మెల్సీ కవిత




న్యూఢిల్లీ : దేశ ప్రగతిలో మహిళల భాగస్వామ్యం పెరగాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆకాంక్షించారు. మహిళా బిల్లుపై బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. మహిళా బిల్లు గురించి కాంగ్రెస్ పార్టీ ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. పెంచబోయే పార్లమెంటు సీట్లలో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని, ఇదే తమ నాయకుడు సీఎం కేసీఆర్ విధానమని స్పష్టం చేశారు. జాతీయ స్థాయి జర్నలిస్టు నిధి శర్మ రాసిన షి ద లీడర్ విమెన్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్ అనే పుస్తకావిష్కరణ సభలో కవిత పాల్గొని మాట్లాడారు.

మహిళలకు ప్రాతినిధ్యం కల్పించడంలో అన్ని ఇండ్లలో ఏం జరుగుతుందో రాజకీయ పార్టీల్లో కూడా అదే జరుగుతుందని కవిత తెలిపారు. మహి ళలకు తగిన ప్రాతినిధ్యం ఉండాలన్న తప్పనిసరి నిబం ధన లేనంత వరకు పార్టీల్లో అదే పరిస్థితి కొనసాగుతుందన్నారు. జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు 50 శాతం కాకుండా 33 శాతం రిజర్వేషన్ ఎందుకన్న చర్చ కూడా జరుగుతోందని, ఎక్కడో ఒక చోట అడుగుముందుకు పడాలని ఆమె స్పష్టం చేశారు.

# పౌరులలో దేశభక్తి, జాతీయతను నింపడమే లక్ష్యం

- 'హర్‌ఘర్ తిరంగా' బైక్ ర్యాలీలో కేంద్ర మంత్రులు..
- దేశ పౌరులు తమ ఇళ్ల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలి : కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ : ఢిల్లీలో ఎంపీల 'హర్‌ఘర్ తిరంగా' బైక్ ర్యాలీని వైస్ ప్రెసిడెంట్ జగదీప్ ధన్‌ఖర్ జెండా ఊపి ప్రారంభించారు హర్‌ఘర్ తిరంగా అభియాన్ 2.0లో భాగంగా శుక్రవారం న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్ నుంచి 'హర్ ఘర్ తిరంగా' బైక్ ర్యాలీని ఉపాధ్యక్షుడు జగదీప్ ధన్‌ఖర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ప్రగతి మైదాన్ నుంచి ప్రారంభమై ఇండియా గేట్ సర్కిల్ మీదుగా మేజర్ ధ్యాన్ చంద్ స్టేడియం వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, అనురాగ్ ఠాకూర్, శోభా కరంద్లాజే, మీనాక్షి లేఖి తదితరులు పాల్గొన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ..15 అగస్టు నాడు దేశవ్యాప్తంగా అందరి ఇండ్లు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాల యాలు, పరిశ్రమలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు.. ఇలా ప్రతిచోటా జాతీయ జెండా ఎగరేయాలని కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, దేశ ప్రజలను కోరారు. తెలుగు ప్రజలు కూడా తమ తమ ప్రాంతాల్లో జరిగే ఇలాంటి ర్యాలీల్లో



స్వచ్ఛందంగా భాగస్వామ్యులై.. జాతీయ భావనను ప్రదర్శించాలని కిషన్ రెడ్డి కోరారు. స్వాతంత్ర్య దినోత్సవమైన అగస్టు 15న దేశ పౌరులు తమ ఇళ్ల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేయాలని కేంద్రమంత్రి జి కిషన్‌రెడ్డి అన్నారు. రూ. 25తో జాతీయ జెండాను కొను గోలు చేయువచ్చని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. పౌరులలో దేశభక్తి, జాతీయతను పెంపొందించడం ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యమన్నారు. ప్రజల హృదయాలలో దేశభక్తి భావనను నింప డం, భారతదేశ ప్రయాణాన్ని, దేశానికి గర్వకారణంగా నిలచిన వ్యక్తులను స్మరించుకోవ డం ఈ ప్రచారం వెనుక ఉన్నప్రధాన ఆలోచన అని తెలిపారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ (ఏకేఏఎం) అధ్వర్యంలో అగస్టు 13 నుండి 15 వరకు దేశ వ్యాప్తంగా 'హర్ ఘర్ తిరంగ' జరుపు కోనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఏకేఏఎం అనేది భారత దేశానికి స్వాతం త్ర్యం వచ్చిన 75 సంవత్సరాల జ్ఞాపకార్థం కొనసాగు తున్న వేడుక. స్వాతంత్ర్య పోరాటం, ఈ దేశం సాధించిన మైలురాళ్లపై దృష్టి సారించడం ఈ ర్యాలీ ముఖ్య లక్ష్యం అని మంత్రిత్వ శాఖ తెలిపింది. గత సంవత్సరం, ఈ ప్రచారం అపారమైన విజయాన్ని సాధించింది. దీనిలో కోట్లాది గృహా లు భౌతికంగా తమ ఇళ్ల వద్ద 'తిరంగ'ను ఎగురవేశారు మరియు 'హర్ ఘర్ తిరంగా' వెబ్‌సైట్‌లో ఆరు కోట్ల మంది సెల్ఫీలను అప్‌లోడ్ చేసారు, "అని పేర్కొంది.

# జాబిల్లిపైకి దూసుకెళ్లిన రష్యా రాకెట్

## - ఇస్రోకి పోటీగా రాకెట్ ప్రయోగించిన రష్యా



జాబిల్లిపైకి రష్యా రాకెట్ దూసుకెళ్లింది. చంద్రుడుకి దక్షిణ ధ్రువంలో ల్యాండర్‌ను దించడమే లక్ష్యంగా లునా - 25 ప్రారంభించింది. తెల్లవారుజామున 2.10 గంటలకు 'లునా - 25' నింగిలోకి దూసుకెళ్లింది. కేవలం ఐదు రోజుల్లోనే లూనా 25 చంద్రుడి కక్ష్యలోకి చేరనుందని అన్నారు. జాబిల్లిపై ఎవరూ చేరని దక్షిణ ధ్రువంలో మరో 3 లేదా 7 రోజుల్లో ల్యాండర్‌ను దిగేలా మాస్కో ఈ ప్రయోగం చేపట్టింది. అగస్టు 21వ తేదీన నాటికి ఈ ల్యాండర్ చంద్రుడిపై అడుగుపెట్టనున్నట్లు రోస్‌కాస్మోస్ ప్రకటించింది. ఇస్రో నిర్ణయించుకున్న సమయానికి ఆగస్టు 23 తేదీ లేదా అంతకంటే ముందుగానే చంద్రుని దక్షిణ ధ్రువంపై రష్యా ల్యాండర్‌ను దించేందుకు రష్యా ప్రణాళిక సిద్ధం చేసింది. ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3కి మాత్రం జాబిల్లిపై దిగేందుకు 41 రోజుల సమయం పడుతోంది. ఇప్పటివరకు ఏ అంతరిక్ష నౌకా చేరని జాబిల్లి దక్షిణ ధ్రువంలో ల్యాండింగ్ సవ్యంగా జరిగితే ఆక్సిజన్, ఇంధనం, నీరు వంటి వనరులపై సమాచారం సేకరించవచ్చని అంచనా వేస్తున్నారు. ఇదే క్రమంలో రష్యా పంపనున్న లూనా-25 దక్షిణ ధ్రువంపై అగస్టు 23 లేదా అంతకన్నా ముందే దిగితే అక్కడ అడుగుపెట్టిన మొదటి దేశంగా రష్యా చరిత్ర సృష్టిస్తుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. చంద్రయాన్-3 అగస్టు 23 సాయంత్రం 5 గంటల 47 నిమిషాలకు చంద్రుని ల్యాండింగ్ చేయనున్నట్లు ఇస్రో ప్రకటించింది. రష్యా, భారత్ ల్యాండర్‌లు రెండు ఒకేసారి చంద్రుని దక్షిణ ధ్రువంపై ల్యాండ్ కావడం వల్ల పరస్పరం ఢీకొనే ప్రమాదం ఉందా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అయితే దీనిపై రష్యా స్పష్టతనిచ్చింది. రెండు దేశాల అంతరిక్ష పరిశోధనా సంస్థలు ల్యాండింగ్ చేయాలనుకున్న ప్రాంతాలు వేరని తెలిపింది. అంతేకాకుండా ల్యాండింగ్ క్రమంలో చంద్రయాన్-3, లూనా-25 పరస్పరం ఢీకొనే ప్రమాదం ఉండదని రష్యా పేర్కొంది.

## రష్యా వైమానిక దాడుల్లో 8 ఏళ్ల బాలుడి మృతి



పశ్చిమ ఉక్రెయిన్‌లో ఇవానో-ఫ్రాంకివ్స్క్ ప్రాంతంలో రష్యా క్షిపణి దాడిలో 8 ఏళ్ల చిన్నారి మరణించినట్లు నివేదించబడింది. "క్లిష్ట పరిస్థితిలో ఆసుపత్రికి తీసుకురాబడిన ఒక చిన్నారితో సహా గాయపడినవారు (ప్రజలు) ఉన్నారు. వైద్యులు పిల్లల జీవితాన్ని రక్షించలేకపోయారు" అని ప్రాంతీయ గవర్నర్ స్విట్లానా ఒనిష్చుక్ చెప్పారు. రష్యా వైమానిక దాడులు అనుమానిత డ్రోన్ ఫ్లైట్ కోసం తాత్కాలికంగా మూసివేయబడిన రెండు రష్యన్ విమానాశ్రయాలు మాస్కోకు పశ్చిమాన డ్రోన్‌ను కూల్చివేసినట్లు రష్యా చెప్పడంతో ఒక చిన్న పిల్లవాడితో సహా ఎక్కువ మంది పౌరులు మరణించారు. రష్యా వైమానిక దాడి ఖార్కివ్ ప్రాంతంలోని ఒక గ్రామంలోని ఒక ఇంటిపై దాడి చేసి 60 ఏళ్ల వృద్ధురాలిని మరణించింది, మరో 60 ఏళ్ల వ్యక్తి గాయపడినట్లు ఖార్కివ్ ప్రాంతీయ గవర్నర్ ఒలేహ్ సిన్యెహుబోవ్ తెలిపారు .



## సెప్టెంబర్ 1న సింగపూర్ అధ్యక్ష ఎన్నికలు

ఎన్నికల విభాగం సింగపూర్ 1 సెప్టెంబర్ 2023 (శుక్రవారం) పోలింగ్ రోజుగా కేటాయించనట్లు అధికారులు తెలిపారు. ప్రధాన మంత్రి లీ హ్సీన్ లూంగ్ ఎన్నికల రిట్ జారీ చేయడంతో ఇది నిర్వహించారు. సింగపూర్‌లో జన్మించిన భారత సంతతికి చెందిన మాజీ సీనియర్ మంత్రి థర్మన్ షణ్ముగరత్నం సహా నలుగురు వ్యక్తులు అధ్యక్ష రేసులో ఉన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తప్పనిసరిగా అర్హత సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకోవాలి అని అన్నారు.

అలాగే, నామినేషన్ రోజున ఒకటి కంటే ఎక్కువ మంది అభ్యర్థులు నామినేషన్ వేస్తే , రిటర్నింగ్ అధికారి సెప్టెంబర్ 1, 2023 (శుక్రవారం)ని పోలింగ్ రోజుగా ప్రకటిస్తారని ఎన్నికల విభాగం ధృవీకరించింది. మరోవైపు, నామినేషన్ రోజు వచ్చి, ఒకే ఒక్క అభ్యర్థి ఉంటే, ఆ అభ్యర్థి సింగపూర్ కొత్త అధ్యక్షుడిగా ప్రకటిస్తారని తెలిపారు.

## పడవ బోల్తా పడి 23 మంది మృతి, 30 మంది గల్లంతయ్యారు



మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రం నుంచి పారిపోతున్న 23 మంది రోహింగ్యాల మృతదేహాలు పడవ బోల్తా పడటంతో వారి మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో ముప్పై మంది గల్లంతయ్యారు, ఎనిమిది మంది ప్రమాదం నుండి బయటపడినట్లు సమాచారం. 50 మందికి పైగా ప్రయాణీకులతో ఉన్న తమ పడవ ఆదివారం నాడు దాని సిబ్బందిచే వదిలివేయబడినప్పుడు మలేషియా చేరుకోవడానికి ప్రయత్నిస్తున్నామని ప్రాణాలతో బయటపడిన వారు చెప్పారు. ప్రతి సంవత్సరం వేలాది మంది రోహింగ్యాలు మలేషియా లేదా ఇండోనేషియాకు ప్రమాదకరమైన సముద్ర ప్రయాణానికి ప్రయత్నిస్తారు. వారు మయన్మార్‌లో వేధింపుల నుండి తప్పించుకుంటున్నారు, బంగ్లాదేశ్‌లో రద్దీగా ఉండే శరణార్థి శిబిరాల నుండి తప్పించుకుంటున్నారు. ఈ వారం మరణించిన వారిలో 13 మంది మహిళలు, 10 మంది పురుషులు ఉన్నారని రెస్క్యూ టీమ్ తెలిపింది. ప్రధానంగా బౌద్ధ మయన్మార్‌లో ముస్లిం రోహింగ్యాలు జాతి మైనారిటీ. బర్మా సైన్యం ప్రారంభించిన మారణహోమం నుండి తప్పించుకోవడానికి వారిలో చాలా మంది 2017లో బంగ్లాదేశ్‌కు పారిపోయారు.

## హవాయి ద్వీపం కార్చిచ్చు.. 53కు చేరిన మృతుల సంఖ్య



అమెరికాలోని హవాయి ద్వీపంలోని అడవుల్లో భీకర కార్చిచ్చులో 53 మంది మంటల్లో సజీవ దహనమయ్యారు. హవాయి ద్వీపమైన మౌయ్‌లో గురువారం జరిగిన అడవి మంటల విధ్వంసంలో పలు ప్రాంతాలు కాలి బూడిదగా మారాయి. హవాయి ద్వీపంలో పర్యాటకులు సందర్శించే స్థలాలన్నీ నల్లటి శిథిలాలతో మారిపోయింది. ఈ కార్చిచ్చు ప్రభావం వల్ల నౌకాశ్రయంలోని పడవలు కాలిపోయాయి. బుధవారం అర్ధరాత్రి హవాయిలోని కిహీలో రాజుకున్న అడవి మంటలు వ్యాపించడంతో వెయ్యికి పైగా భవనాలు కాలి బూడిదగా మారాయని హవాయి గవర్నర్ జోష్ గ్రీన్ తెలిపారు. హరికేన్ గాలుల తీవ్రత వల్ల మంటలు వేగంగా వ్యాపించాయి. కార్చిచ్చు బారి నుంచి తప్పించుకునేందుకు కొంతమంది సముద్రంలోకి దూకారు. భవనాల్లో మంటలు వ్యాపించి సైరన్ మోగడంతో తాము ద్వీపంలోని ప్రధాన విమానాశ్రయానికి తరలి వచ్చానని బోస్కో బే చెప్పారు. కార్చిచ్చుతో అలముకున్న దట్టమైన పొగ విషపూరితం కావడంతో పలువురు మృత్యువాత పడ్డారన్నారు.

## భారతదేశం నుండి కొలంబో వరకు బౌద్ధ సర్క్యూట్లో బైక్ రైడ్ యాత్ర

నేపాల్‌లోని బుద్ధుడి జన్మస్థలం నుండి భారతదేశంలోని బౌద్ధ అరాధనల పవిత్ర స్థలాల ద్వారా కొలంబో వరకు బౌద్ధ సర్క్యూట్‌లో బైక్ రైడ్ యాత్రను నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఈ విషయమై శ్రీలంక ప్రధానమంత్రి దినేష్ గుణవర్దనతో ప్రాథమిక చర్చ నిర్వహించారు. ప్రతిపాదిత సైకిల్ యాత్ర నేపాల్‌లోని బుద్ధుని జన్మస్థలమైన లుంబినీ నుండి భారతదేశంలోని బౌద్ధ ఆరాధనల పవిత్ర స్థలాల ద్వారా కొలంబో వరకు శ్రీలంక, భారతదేశం, నేపాల్ త్రివిధ దళాలు, మూడు దేశాల యువకుల భాగస్వామ్యంతో జరుగుతుందన్నారు. 2,600 సంవత్సరాల క్రితం బుద్ధుడు గడిపిన కుసినారా, బుద్ధ గయా, షావస్తి, సారనాథ్, సంకస్సా గుండా బైక్ రైడ్ వెళుతుంది. ఇది బౌద్ధ కుడ్యచిత్రాలకు ప్రసిద్ధి చెందిన మహారాష్ట్ర రాష్ట్రంలోని అజంతా, ఎల్లోరా గుండా వెళుతూ, దక్షిణ భారతదేశానికి చేరుకుంటుంది. ఇది మన్నార్‌కు ఫెర్రీలో రామేశ్వరం వద్ద సముద్రాన్ని దాటి రోడ్డు మార్గంలో కొలంబో చేరుకుంటుందని అన్నారు. భారతదేశం, శ్రీలంక, నేపాల్ అనే మూడు దేశాల మధ్య మతపరమైన, సాంస్కృతిక సంబంధాలను పెంపొందించడానికి ఈ సైకిల్ యాత్ర నిర్వాహకుల కృషిని అభినందిస్తూ - సైక్లింగ్‌కు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని శ్రీలంక ప్రధాని హామీ ఇచ్చారు. సాంస్కృతిక



వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో, ఈ బైక్ రైడ్ డిసెంబర్‌లో జరగనుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నిర్వాహకులు స్పీకర్ మహింద యాపా అబేవర్దన, మంత్రి విదుర విక్రమనాయక, రాష్ట్ర మంత్రి రోహన దిసానాయకలతో చర్చలు నిర్వహించారు. దీనిని వన్ యూనివర్స్ ఆర్గనైజేషన్ నిర్వహిస్తోందన్నారు. దాని సభ్యులు రాహుల్ పటేల్, భారతదేశం, మహారాష్ట్ర నుండి రితేష్ వసంత్ చందన్, ప్రశాంత్ కరుల్కర్, శ్రీలంక సహచరులు పియల్ దర్శన, సహన్ రాందును జయనెత్తి, జగత్ నిశేంద్ర, ఉదేశి గుణరత్నే చర్చలలో పాల్గొన్నారు.